# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ – మంగళవారం– 05– నవంబర్ – 2024 సంపుటి : 8 సంచిక : 316 పేజీలు : 8 వెల : రూ.5

HYDERABAD | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | AMARAVATHI | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

Happy Birthday 100



జిమ్మీకి నూరేండ్లు 2



## ఘనంగా మృత్యు దినోత్సవం

అస్థిపంజరాల వేషాలు ధరించిన యువతీయువకులు మృత్యు దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మెక్సికో దేశవ్యాప్తంగా నవంబర్ 3న మృత్యు దినోత్సవాలను నిర్వహించడం ద్వారా మరణించిన తమ పెద్దలను గుర్తు చేసుకోవడం సంప్రదాయం.





## ధాన్యం కొనుగోళ్లు

# సాఫీగా జరగాలె

### సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించాలె

- అధికారుల్లో సమన్వయం ముఖ్యం
- కొనుగోళ్లు పూర్తయ్యేవరకు అధికారులు జాగ్రత్తగా ఉండాలె
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్,మనంన్యూస్ 4:** ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. కొనుగోళ్ల ప్రక్రియకు సంబంధించి, అందులోని సాదకబాధకాలకు సంబంధించి సీఎం ఆరా తీశారు. కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. ఏమైనా సమస్యలు తలెత్తితే ఎక్కడికక్కడ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హైదరాబాద్ మినహా మిగితా అన్ని ఉమ్మడి జిల్లాలకు ఇప్పటికే అధికారులను నియమించారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకొని రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ...మిగతా 2లో

**8 న యాదాద్రికి సీఎం రేవంత్**

- పుట్టిన రోజు సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోనున్న రేవంత్‌రెడ్డి
- వైటీడీపీ అధికారులతో సమీక్ష

### సీఎం సార్.. థాంక్స్

విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జిలను పెంచిన సందర్భంగా ముఖ్యమంతి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసం జూబ్లీ హిల్స్‌లో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గత పదేళ్లలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రస్తుతం ప్రజాప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని వివరించారు. యువత విద్యను నిర్లక్ష్యం చేయొద్దని ఆయన అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక స్ప ృహకూడా ముఖ్యమని అన్నారు. అయితే రెచ్చగొట్టే రాజకీయ పార్టీలను పాతర వెయ్యాలన్నారు. చదువుకున్న వారు ప్రయోజకులు అయితే సామాజిక స్పృహతో ఉన్నవారు సమాజంలో గర్వించతగిన నేతలుగా మారుతారని ఉన్నత చదువులు చదువుకుని... తెలంగాణ పునర్నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి.

## టెట్ నోటిఫికేషన్

# విడుదల

- ఈనెల 20వరకు దరఖాస్తుల స్వీకరణ



**హైదరాబాద్, నవంబర్ 4(మనంన్యూస్):** తెలంగాణ టెట్ నోటిఫికేషన్ ను సోమవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. 2025 జనవరి లో టెట్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ నెల 20 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. 2025 జనవరి 1 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మే లో నిర్వహించిన టెట్ పరీక్షకు 2,35,000 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 1,09, 000 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ ఏడాది ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసింది. ఈ జాబ్ క్యాలెండర్ విడుదల ...మిగతా 2లో

## గ్యారెంటీల పేరుతో గారడీ

కాంగ్రెస్ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫైర్

**ప్రచారం ఫుల్.. పనులు నిల్**

- తులం బంగారం ఎప్పుడు ఇస్తారు..
- స్కూటీలు ఎప్పుడిస్తారు

2

### వెండి, బంగారం ధరలు

## తగ్గినయంట!!

**హైదరాబాద్ :** పెండ్లిళ్లు, పండుగల సీజన్‌లో లక్షకు చేరువయ్యే దిశలో పైపైకి ఎగిసిన వెండి, బంగారం ధరలు సోమవారం తగ్గినట్టు ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకటించింది. నిన్నటి వరకూ ఉన్న తులం (10 గ్రాముల) బంగారం ధర రూ.1300 తగ్గి 81,100 దగ్గరి నిలిచిపోయినట్టు ఆ సంస్థ తెలియజేసింది. లక్ష రూపాయిల ధర దాటిన వెండి ధర కూడా తగ్గి రూ. 94,900కు దిగింది. అయితే నేడు జరుగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు, చైనాలో ఉద్దీపన ప్యాకేజీ నేపథ్యంలో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులుండొచ్చని సమాచారం.



2

## ప్రేమోన్మాద దాడి

యువతిని కత్తితో పొడిచి పరారైన ఉన్మాది

# ఆయనొక పులకేసి

- రేవంత్‌రెడ్డి ప్రజలను హింసిస్తుంటే మౌనం ఎందుకు?
- రాహుల్‌గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, నవంబర్ 4(మనంన్యూస్):** పులకేసి మాదిరిగా మీ ముఖ్యమంత్రి ప్రజలను హింసిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? అంటూ రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ ఏడాది పాలనలో పదేళ్ల విధ్వంసం సృష్టిస్తున్నారు. తెలంగాణ ప్రజలు పిలిస్తే క్షణాల్లో వస్తానన్న రాహుల్ గాంధీ ఇన్నాళ్లు ఎక్కడ దాక్కుకున్నారు? అని ప్రశ్నించారు. గాంధీ భవన్ కు కాదు ప్రజల దగ్గరకు వెళ్లే దమ్ముందా? అన్నారు. ఆరు గ్యారంటీలు, ...మిగతా 2లో





2

# ఇయ్యాల్నే పోలింగ్

హోరాహోరీగా అమెరికా అధ్యక్ష ఎన్నికల పోరు

గెలుపు ఎవరిదనే విషయం ప్రపంచవాప్తంగా మరింత ఆసక్తి

## స్టాక్ షాక్

**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కో శాతం మేర నష్టపోయాయి. అమెరికా ఎన్నికలు, వడ్డీ రేట్లపై త్వరలో ఫెడ్ తన నిర్ణయాలను ప్రకటించ నుండడంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1500 పాయింట్ల మేర నష్టపోగా.. ఆ తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24 వేల మార్కును కోల్పోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.448 లక్షల కోట్ల నుంచి రూ.442 లక్షల కోట్లకు చేరడం గమనార్హం.



# కుల గణన ఆగదు

### స్పష్టం చేసిన మంత్రి పొన్నం

### 150 ఇండ్లకో ఎన్యూమరేటర్



**హైదరాబాద్, నవంబర్ 4(మనంన్యూస్):** కులగణన చేయడాన్ని ఎవరు కాదన్నా ఆగదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కనకదుర్గమ్మ దర్శనానంతరం వేద పండితులు పొన్నం ప్రభాకర్ కు వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు, వేదపండితులు మంత్రికి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి దర్శనం ఎంతో సంతోషదాయకం అన్నారు. కులగణన చేయడాన్ని ఎవరు కాదన్నా ...మిగతా 2లో

# జిమ్మీ కార్టర్ ..100

ఒక పక్క అధ్యక్ష ఎన్నికల సందడితో మోతెక్కిపోతున్న అమెరికాలో మాజీ అధ్యక్షుడు 100వ పుట్టిన రోజు జరుపుకోవడం ఉత్సాహపూరిత వాతావరణం నెలకొన్నది.1924 అక్టోబరు 1న జన్మించిన ఆయన ఇటీవలే తన వందో పుట్టినరోజును ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. జార్జియాలో పుట్టిన కార్టర్.. 1977-1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 33వ అధ్యక్షుడిగా పనిచేశారు. ఓ రైతుగా, నేవీ ఉద్యోగిగా, గవర్నర్, దేశాధ్యక్షుడిగా.. మానవతా వాదిగా ప్రపంచానికి ఆయన సుపరిచితులు. 2002లో నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారిని జయించిన దృఢ సంకల్పం ఆయన సొంతం. ప్రపంచానికి పెద్దన్నలాంటి అమెరికాకు అధ్యక్షుడిగా పనిచేసి, వందేళ్లు బతికిన తొలి వ్యక్తిగా రికార్డులకెక్కారు. ''నిర్దిష్ట లక్ష్యం ఏర్పరచుకోవడం, దాన్ని చేరుకునేందుకు కష్టపడటం.. అది పూర్తయ్యాక మరో లక్ష్యాన్ని సిద్ధం చేసుకోవడం, దాని సాధనకు అనుగుణంగా సన్నద్ధమవ్వడం.. అలా పనిలోనే సంతోషాన్ని వెతుక్కోవడం అలవాటుగా చేసుకున్నాను కాబట్టే నిరంతరం పనిలో నిమగ్నమయ్యేవాడిని. అలా మెదడుతోపాటు మనసునూ ఉత్సాహంగా ఉంచుకునేవాడిని' అందుకే 100 వయస్సులోనూ హుషారుగా ఉన్నాను 'ఎవరైనా ఈ టెక్నిక్ ఫాలో అయితే హాయిగా వందేళ్లు నిండు జీవితం అనుభవించవచ్చు' అన్నారాయన.

# గ్యారెంటీల పేరుతో గారడీ



**హైదరాబాద్, నవంబర్ 4(మనంన్యూస్):** బీజేపీ, ఆఖ్ఖి ఒక్కటేనని కాంగ్రెస్ అంటుంది. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అని బి.ఆర్.ఎస్ వాళ్ళు అంటున్నారు. అంటే బీజేపీ పార్టీ అంటే అంత చులకనగా కనిపిస్తుందా అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు.
రాహుల్ గాంధీ వస్తున్నాడంటా.. మరి హామీలు ఎప్పుడు ఇస్తాడో చెబుతాడా.. తులం బంగారం ఎప్పుడు ఇస్తారు.. స్కూటీలు ఎప్పుడిస్తారు అని ప్రశ్నించిన ఆయన.. రాష్ట్రం ఏర్పాటు తరువాత సోనియా గాంధీ రెండో జన్మదినం రాబోతుంది. కనీసం అప్పుడైనా హామీలు అమలు చేస్తారా అని అడిగారు.అయితే రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారో చెప్పాల్సిన భాధ్యత రాహుల్ గాంధీ పై ఉంది. రైతులకు సంబంధించి చివరి గింజ వరకు కొనుగోలు చేయాల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉంది. విస్తృత స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ చేసి కొనుగోలు చేయాలి. గోనే సంచితో మొదలుకొని మార్కెట్ యార్డు రెంటూతో సహా చెల్లించడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు.. తరువాత ఇస్తున్న హామీలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో అనేక నూతన హామీలు ఇస్తున్నారని, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఉందని ఎద్దేవా చేశారు. కనీసం అ సంక్షేమ పథకాలు ఉన్నాయా లేదా అని కూడా చెప్పడం లేదని, గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.అమలుకు సాధ్యం కానీ హామీలు కాంగ్రెస్ ఇస్తుందని, కర్ణాటకలో దివాళా తీసే పరిస్థితిలో ప్రభుత్వం ఉన్నారు. తెలంగాణ పరిస్థితి ఇంకా దయనీయంగా ఉందన్నారు. తెలంగాణలో హామీలు అమలు చేయకుండా బుకాయిస్తున్నారన్నారు. నిరుద్యోగ యువత ఆకలి కేకలని పోలీసుల లాఠీలతో అణచివేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం సంపద పెంచే పనులు చేయడం లేదని పేర్కొన్నారు. . తెలంగాణ ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని మండిపడ్డారు. పంటలకి ఇస్తామన్న బోనస్ ఇవ్వడం లేదని, రెండు లక్షల రుణమాపి పూర్తి స్థాయిలో చేయలేదని, రైతు భరోసా ఎక్కడకి పోయిందో తెలియదు. కాంగ్రెస్ పార్టీలో ప్రచారం ఫుల్.. పనులు నిల్ అని కిషన్ రెడ్డి ఆరోపించారు.

# ఆయనొక పులకేసి



(మొదటి పేజీ తరువాయి)
420 హామీల పేరుతో మోసం చేసినందుకు తెలంగాణ ప్రజలకు ముందు క్షమాపణ చెప్పాలన్నారు. ఏడాదిలోనే అన్ని వర్గాలను రోడ్డెక్కించిన ఘనత మీ ప్రభుత్వానిదే అన్నారు. సబ్బండ వర్గాలను మోసం, నయవంచనకు గురి చేసిన పాపంలో ప్రధాన పాత్ర మీదే అని తెలిపారు. మీ వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టా అంతా ఉన్నాయన్నారు. పులకేసి మాదిరిగా మీ ముఖ్యమంత్రి ప్రజలను హింసిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? అని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి దమ్ముంటే హైడ్రా, మూసీ బాధితులకు వద్దకు వెళ్లాలన్నారు. మీ చేతగాని పాలనతో రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల ఉసురు పోసుకున్నారని తెలిపారు. పార్టీ ఫిరాయింపులతో రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న మీ ముఖ్యమంత్రికి ఎందుకు అండగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ అనుమతితోనే అదానీతో దోస్తీ, మూసీ ప్రాజెక్ట్ చేపడుతున్నారని తెలిపారు. అభివృద్ధి పథంలో ఉన్న తెలంగాణను అవినీతి తెలంగాణాగా మార్చారన్నారు. తెలంగాణ ప్రజల తరఫున అడుగుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికారం కోసం హామీలిచ్చి సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ తరఫున మీరు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.

## 8 న యాదాద్రికి సీఎం రేవంత్

**హైదరాబాద్, నవంబర్ 4(మనంన్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి 8న యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించనున్నారు. ఆరోజు తన పుట్టిన రోజు సందర్భంగా తొలుత యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోనున్నారు. ఆ తర్వాత అక్కడ వైటీడీఏపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం భువనగిరి నియోజకవర్గ పరిధి వలిగొండ మండలంలో గల బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో చేపట్టబోయే మూసీ పునరుజ్జీవ ప్రజా చైతన్య యాత్రలో పాల్గొంటారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న ప్రాజెక్ట్ పైలాన్ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత పైప్ లైన్ పనులకు రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి.

## ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరగాలే

(మొదటి పేజీ తరువాయి)

**ధాన్యం కొనుగోళ్ల అధికారులు వీళ్లే..**
ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు కృష్ణ ఆదిత్య, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆర్.వి. కర్ణన్,నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు అనితా రామచంద్రన్, నిజామాబాద్,కామారెడ్డి జిల్లాలకు డా.ఏ. శరత్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు డి.దివ్య, మహబూబ్‌నగర్, నారాయణపేట,వనపర్తి, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్ జిల్లాలకు రవి, వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు టి. వినయ కృష్ణారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు హరిచందన దాసరి, ఖమ్మం,భద్రాది కొత్తగూడెం జిల్లాలకు కె. సురేంద్రమోహన్.

## కుల గణన ఆగదు

(మొదటి పేజీ తరువాయి)
ఆగదని అన్నారు. ప్రతీ 150 ఇళ్ళకీ ఒక ఎన్యూమరేటర్ ఉంటారని తెలిపారు. కులగణన ద్వారా తెలంగాణ ఒక దిక్సూచి కావాలని అన్నారు. కులగణన మీద అందరూ పలు విధాలుగా మాట్లాడుతు న్నారని మండిపడ్డారు. మేం కులగణన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో మద్యపాన నిషేధం లేదని, ఎటువంటి పార్టీలు నిర్వహించినా చట్టానికి లోబడే ఉండాలన్నారు. అశ్లీలత, డ్రగ్స్ లేకుండా పార్టీలు చేసుకుంటే ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టంచేశారు. పొరుగు న వారికి ఇబ్బంది కలిగేలా పెద్ద పెద్ద శబ్దాలతో పార్టీలు నిర్వహిస్తే వారి ఫిర్యాదు మేరకు అధికారులు దాడులు చేస్తే దాన్ని ప్రభుత్వంపై నెట్టడం సరికాదన్నారు. ఉద్యమాలు, నిరసనలపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం లేదని మంత్రి పొన్నం గుర్తుచేశారు. తెలంగాణలో మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణంపై పునః సమీ క్షించే ప్రసక్తే లేదని వెల్లడించారు. ఇంకా మెరుగైన సేవలు ఎలా అందించాలో ప్రయత్నిస్తామ న్నారు. బీఆర్ఎస్, బీజేపీలు మా ప్రభుత్వా నికి సూచనలు చేస్తే ఎలాంటి అభ్యంతరం లేదని, వాటిని స్వీకరిస్తామని మంత్రి క్లారిటీ ఇచ్చారు.

# ఇయ్యాల్నే పోలింగ్



హైదరాబాద్ : ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల తుది ఘట్టమైన ప్రత్యక్ష పోలింగ్ నేడు జరుగనున్నది. భారతీయ మూలాలున్న కమలా హ్యారిస్ అధ్యక్ష బరిలో ఉండడంతో భారతీయులు ఈ ఎన్నికలపై సహజంగానే ఆసక్తి పెంచుకున్నారు. ఎన్నికల తుది దశ ప్రచారం జరుగుతున్న సమయంలో సెఫాలజిస్టులు, సర్వే సంస్థలు వెలువరిస్తున్న అంచనాలు రోజుకో వైపు మొగ్గు చూపుతుండడంతో గెలుపు ఎవరిదనే విషయం ప్రపంచవ్యాప్తంగా మరింత ఆసక్తిని పెంచుతున్నది. కొందరు ఈ ఎన్నికలు ఆ దేశంలోని సంపన్నులకు, మధ్యతరగతి వారికి మధ్య జరుగుతున్న పోరాటంగా కూడా చెబుతున్నారు. ఫోర్బ్స్ సంస్థ ప్రకటించిన మేరకు చూస్తే డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి అయిన కమలా హ్యారిస్ ఆస్తి (8 మిలియన్ డాలర్లు) దాదాపు 67 కోట్ల రూపాయలు కాగా, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆస్తి (8 బిలియన్ డాలర్లు) దాదాపు 67 వేల కోట్ల రూపాయలు. కాబట్టే ఇది ధనవంతులకు, మధ్య తరగతి వారికి యుద్ధం అని అభివర్ణిస్తున్నారు. మంగళవారం మన దేశ కాలమానం ప్రకారం ఉదయం 4.30కి మొదలయ్యే పోలింగ్ 9.30కి ముగుస్తుంది. బుధవారం ఫలితాలు వెలువడుతాయి. ఈ ఎన్నికలపై అంచనాలు, ఆసక్తులకు తోడు ఎన్నో వింతలు, విశేషాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. మన దేశానికి సంబంధించిన బెంగాలీ భాషకు కూడా ఈ సారి న్యూయార్క్ రాష్ట్ర బ్యాలెట్ పేపర్లో చోటు దక్కడం విశేషం.

## గాజాలో సహాయానికి తీవ్ర ఆటంకం..



**జెరూసలెం:** గాజాకు ఐక్యరాజ్య సమితి(ఐరాస) అందిస్తున్న మానవతా సహాయానికి తీవ్ర ఆటంకం కలిగింది. పాలస్తీనా శరణార్థులకు మానవతా సహాయం నిమిత్తం ఇంతకాలం యూఎన్తో ఉన్న ఒప్పందాన్ని ఇజ్రాయెల్ రద్దు చేసుకున్నట్లుగా అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి.
దీని వల్ల ఐరాస నుంచి గాజాకు ఆహారం, మందులు, వైద్యసదుపాయాల కోసం నిధులు కేటాయించడానికి వీలుండదు. ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ అయిన యూఎన్‌ఆర్డబ్ల్యూఏ(ఖ్రాఖీఅ)లో హమాస్ చొరబడిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. అయితే ఇజ్రాయెల్ వ్యాఖ్యలను యూఎన్‌ఆర్డబ్ల్యూఏ ఖండించింది. ఆరోపణలపై దర్యాప్తు చేసి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.
ఇక తమ దళాలు సిరియాలో భూదాడులు చేసినట్లుగా ఇజ్రాయెల్ ప్రకటించింది. కాగా హమాస్తో యుద్ధం ప్రారంభమయినప్పటి నుంచి ఇజ్రాయెల్ దళాలు సిరియాపై దాడులు చేస్తున్నట్లుగా ప్రకటించడం ఇదే మొదటిసారి. గాజా, లెబనాన్లో కాల్పుల విరమణ ఒప్పందం గురించి అమెరికా, ఇతర ప్రపంచ దేశాల నుంచి ఒత్తిడి వస్తున్నప్పటికీ ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతూనే ఉంది. లెబనాన్ సరిహద్దు ప్రాంతాలను దాటి విస్తరిస్తోంది. ఇటీవల దక్షిణ లెబనాన్లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాల(యూనిఫిల్)పై ఇజ్రాయెల్ సైన్యం(ఐడీఎఫ్) చేసిన దాడుల్లో 15 మంది ఐరాస సైనికులు గాయపడిన విషయం తెలిసిందే.
అంతే కాకుండా తమపై ఇరాన్ చేసిన దాడిని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ఖండించలేదని ఇజ్రాయెల్ ఆరోపించిన విషయం విదితమే. ఉగ్రవాదులు, రేపిస్టులు, హంతకులకు అండగా నిలుస్తున్నారని, ఐరాస చరిత్రపై ఆయనో మాయని మచ్చ అంటూ తీవ్ర విమర్శలు చేసింది. ఈ క్రమంలో ఆయనను 'పర్సనా నాన్ గ్రాటా'గా ప్రకటించామని పేర్కొంటూ.. ఇజ్రాయెల్లోకి ప్రవేశించకుండా నిషేధిస్తున్నట్లు టెల్‌అవీవ్ ప్రతినిధులు వెల్లడించారు.
అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి ఆంటోని బ్లింకెన్ చొరవతో ఇజ్రాయెల్- హమాస్ వర్గాలు సంధి ఒప్పందానికి వస్తున్నాయి. గాజాలో కాల్పుల విరమణ ఒప్పంద చర్చల్లో తమ నిఘా అధిపతి పాల్గొంటున్నారని ఇటీవల ఇజ్రాయెల్ పేర్కొంది. ఒప్పందం కుదిరితే పోరాటం ఆపేస్తామని హమాస్ వర్గాలు సైతం వెల్లడించాయి. ఓ వైపు ఒప్పందం దిశగా అడుగులు పడుతున్నా.. దాడులు మాత్రం తగ్గకపోవడం గమనార్హం.

# టెట్ నోటిఫికేషన్ విడుదల



(మొదటి పేజీ తరువాయి)
సమయంలో రెండు సార్లు టెట్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించింది. ఈ హామీ మేరకు రెండోసారి టెట్ పరీక్షను నిర్వహించేందుకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. టెట్ పేపర్-1కు డీఈడీ, పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు. స్కూల్ అసిస్టెంట్గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్షకు హాజరుకానున్నారు. టెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటివరకు తొమ్మిది సార్లు పరీక్షలు నిర్వహించగా...జనవరిలో పదోసారి జరగనుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత మే పరీక్షతో కలుపుకొని ఆరుసార్లు పరీక్షలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్ను నిర్వహిస్తుండటం విశేషం.

# యువతిపై ప్రేమోన్మాద దాడి

**మెదక్, నవంబర్ 4, మనం న్యూస్ ప్రతినిధి:** పరీక్ష రాసేందుకు వచ్చిన ఓ విద్యార్థినిపై ప్రేమోన్మాది కత్తితో దాడి చేసిన సంఘటన మెదక్ పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాదుకు చెందిన దివ్యవాణి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దూరవిద్య కోర్సు చదువుతుంది. పరీక్షల నిమిత్తం ఆమె అవుసులపల్లిలో బంధువుల వద్ద ఉంటూ పరీక్షలకు హాజరవుతుంది. అయితే కొన్నాళ్ల నుంచి బెంగళూరుకు చెందిన చేతన్ అలియాస్ కిరణ్ అనే యువకుడు దివ్యవాణిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ప్రేమను అంగీకరించడం లేదని కోపం పెంచుకున్న చేతన్ సోమవారం పరీక్షలు రాయడానికి కళాశాలకు వచ్చిన దివ్యవాణి వద్దకు వెళ్లి చేతిలో ఆమె చేతిలో ఉన్న సెల్ ఫోన్ ను పగలగొట్టి తన వెంట తెచ్చుకున్న కత్తితో యువతిపై దాడి చేసి పరారయ్యాడు. యువతి చేతికి గాయమై రక్తస్రావమైంది. అక్కడే ఉన్న స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో ఓ ఆసుపత్రికి తరలించారు. ఘటన విషయం తెలుసుకున్న మెదక్ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. నిందితుడి పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.



జూబ్లీ హిల్స్‌లో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన దృశ్యం

# భారతీయుల భద్రతపై ఆందోళన

## కెనడాలో ఆలయ దాడి ఘటనపై కేంద్రం


**ఢిల్లీ:** కెనడాలో మరోసారి రెచ్చిపోయిన ఖలిస్థానీలు.. అక్కడి బ్రాంప్టన్లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకొని భక్తులపై దాడులు చేశారు. దీనిపై భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడారు. ''ఉగ్రవాదులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ తరహా దాడుల నుంచి అన్ని ప్రార్థనాస్థలాలను సంరక్షించాలని మేం కెనడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం ఆశిస్తున్నాం. కెనడాలో మా దేశీయు ల భద్రత గురించి భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొగ్గరు'' అని జైస్వాల్ అన్నారు. బ్రాంప్టన్లోని ఆలయ కాంప్లెక్స్లో కొందరు ఖలిస్థానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్గా మారింది. ఈనేపథ్యంలో ఆలయం వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. దీనిని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్రంగా పరిగణించారు. అక్కడి ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామని పేర్కొన్నారు. మరోవైపు కెనడా ఎంపీ చంద్ర ఆర్య స్పందిస్తూ కెనడాలో ఎంత తీవ్రస్థాయిలో హింసాత్మక తీవ్రవాదం పెరిగిపోయిందో ఈ ఘటన చెబుతోందన్నారు. కెనడా హిందువులు ముందుకొచ్చి తమ హక్కులను కాపాడుకో వాలన్నారు. బ్రాంప్టన్లోని హిందూ ఆలయం వెలుపల నిర్వహిస్తోన్న కాన్సులర్ క్యాంప్పై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేయడం తీవ్ర నిరాశపరిచిందని ఒట్టావాలోని ఇండియన్ హై కమిషన్ వ్యాఖ్యానించింది. ''భారత వ్యతిరేక శక్తుల దాడితో మా క్యాంపు కార్యక లాపాలకు అంతరాయం కలిగింది. ఇలాంటి చర్యలు తీవ్ర నిరాశకు గురిచేశాయి'' అని పేర్కొం ది. గత కొన్ని నెలలుగా కెనడాలోని ఆలయాలపై వరుసగా దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. అక్కడి ఆలయ గోడలపై భారత వ్యతిరేక నినాదాలను రాసిన ఘటనలు చోటుచేసుకున్నాయి.

## సర్పంచులకు మార్చిలోగా బకాయిలు చెల్లిస్తాం: మంత్రి పొన్నం

**హైదరాబాద్:** తెలంగాణలో సర్పంచ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సర్పంచ్ల బకాయిలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని, రాజకీయ పార్టీల ట్రాప్లో పడవద్దన్నారు.గాంధీభవన్లో మంత్రి పొన్నం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్ఠి (చిట్చాట్)లో మాట్లాడారు. సర్పంచులకు మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా భారాస నేతలు సర్పంచ్ల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో సర్పంచ్ల ఆత్మహత్యలకు కారణమైన వారే.. ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్రెడ్డి తెలంగాణకు ఏం చేశారు? అని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదలు సంభవించినప్పుడు రూ.10 వేల కోట్ల నష్టం వాటిల్లితే.. కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందని మండిపడ్డారు.

# రైతన్న నడ్డివిరిస్తున్న కాంగ్రెస్

- **రైతులను గాలికి వదిలిన గాలి మోటర్ సర్కార్**
- **ఎక్స్‌లో కేటీఆర్ ట్వీట్**



**హైదరాబాద్, నవంబర్ 4(మనంన్యూస్):** తెలంగాణ రైతన్న నడ్డివిరిచి గాల్లో విహరిస్తున్న మోసకారి కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ధాన్యం కొలుగోలు విషయం పై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నీళ్లల్లో ధాన్యం -ధర్నాలో రైతు-షరతుల్లో మిల్లర్లు అంటూ ట్వీట్ చేశారు. పెళ్లిళ్లలో సీఎం, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరా పోయింది, దీపావళి పోయింది, కార్తీకమసమొచ్చినా ధ్యానం కొనుగోళ్లు మాత్రం కానరావడం లేదన్నారు. నాడు గింజగింజకు కేసీఆర్ హామీ - నేడు గడియగడియ గండమే అంటూ ట్విటర్ వేదికగా ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. మిల్లర్లతో చర్చలు లేవు - రైతుకు భరోసా కరువు- అన్నదాతను గాలికి వదిలిన గాలి మోటార్ సర్కార్ అంటూ మండిపడ్డారు. ధాన్యం కొంటే 500 బోనస్ - అసలు కొనకుంటే అంతా బోగస్ అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సమీక్ష లేదు - సమావేశం లేదు - ధాన్యం పై కప్పే కవర్లు లేవు - అసలు సమయమే లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ లేదు - రైతు బంధు లేదు - రైతు భీమా లేదు - చివరకు పంట కొనుగోళ్లు లేవన్నారు. లేవు లేవు లేవు అసలేమీ లేవు ఈ అసమర్థపు సన్నాసి పాలనలో ఏమిలేవు అని ట్విటర్ వేదికగా కేటీఆర్ సంచనల వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణకు ఏం ఇచ్చారు

## మోదీ వ్యాఖ్యలు ఖండించాలి ● కిషన్‌రెడ్డి పై మంత్రి పొన్నం ఫైర్

**హైదరాబాద్, నవంబర్ 4(మనంన్యూస్):** కిషన్ రెడ్డి తెలంగాణ కి ఏం ఇచ్చారో చెప్పండని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం గాంధీభవన్లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ తెలంగాణ ప్రయోజనాల కోసం కిషన్ రెడ్డి టూరిజం నుండి ఏం తెచ్చావు చూపించాలన్నారు. కిషన్ రెడ్డి ది నిజంగా తెలంగాణ డీఎన్ఏ ఐతే.. మోడీ వ్యాఖ్యలు ఖండించాలని, తెలంగాణ ఏర్పాటును పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నించిన మోడీ వ్యాఖ్యలు తప్పు కదా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ సలహా మేరకు.. కిషన్ రెడ్డి బీజేపీ అధ్యక్షుడు అయ్యారని, ఆయన మమ్మల్ని తిడితే అశ్చర్యపోవాల్సిన ఏముందన్నారు. మోడీ



వ్యాఖ్యలు ఖండించక పోతే తెలంగాణ బిడ్డలు కారు మీరు అని మండిపడ్డారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరి బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో సర్పంచులు గురించి మాట్లాడ్తున్నారని, బీఆర్ఎస్ టైం లో సర్పంచుల ఆత్మహత్యలకు కారణం అయినవారే మద్దతుగా ధర్నా లు చేస్తున్నారని మంత్రి పొన్నం మండిపడ్డారు. సర్పంచుల బకాయిలకు ప్రభుత్వం గ్యారెంటీ పొలిటికల్ పార్టీల ట్రాప్ లో పడకండని, రాష్ట్రం లో సర్పంచులు ఆందోళన చెందాల్సిన అవసరమా లేదన్నారు. సర్పంచులను మా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికి తెలుసు ఓపిక పట్టండి మార్చ్ నెలాఖరు లోగా బకాయిలు చెల్లిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం పది ఏండ్ల నుండి చేసింది ఏంటో కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని, అమర వీరుల స్థూపం దగ్గర చర్చకు రావాలన్నారు. వరద నష్టం నివేదిక కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్ కు నివేదించామన్నారు. పది వేల కోట్ల నష్టానికి 400 వందల కోట్లు ఇచ్చారని, మూసీ పరివాహక ప్రాంతాలను బిఆరెస్ రెచ్చకొట్టే కార్యక్రమం ముగిశాక న్యాయం చేయడానికి మేము వెళతామన్నారు.



## ప్రజావాణికి 5 దరఖాస్తులు

**రంగారెడ్డి,నవంబర్ 04(మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం హయత్ నగర్ సర్కిల్ కార్యాలయములో డాక్టర్ తిప్పర్తి యాదయ్య ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ ప్రజావాణి కార్యక్రమములో మొత్తం 5 టౌన్ ప్లానింగ్ 1,ఇంజనీరింగ్ 2,ప్రాపర్టీ టాక్స్ 1,శానిటేషన్ 1 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అని తెలిపారు.

## స్వీయ సంరక్షణకు కరాటే ఎంతో అవసరం

- **చిలుక ఉపేందర్ రెడ్డి**



**రంగారెడ్డి,నవంబర్ 04(మనం న్యూస్):** స్వీయ సంరక్షణకు కరాటే ఎంతో అవసరం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారంమహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ లో డి జ్ స్పోర్ట్స్ హబ్ లో కరాటే క్లాస్ లను చిలుక ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ కరాటే వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు ఔతారు అని అన్నారు.అనంతరం జరిగిన కరాటే పోటీలను తిలకించి పోటిలల్లో ప్రథమ బహుమతి పొందిన పల్లవి ని అభినందించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు, నిర్వాహకులు శ్రీకాంత్, అరవింద్, కరాటే శిక్షకులు మహేష్, రాము, శివ, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టద్దు

- **జిల్లా ఎస్పీ జానకి**

**మహబూబ్ నగర్ బ్యూరో, నవంబర్ 04(మనం న్యూస్ ):** రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్ప కనపడక ధాన్యము కుప్పకు ఢీకొని చనిపోయిన సంఘటనలు ఎన్నో జరిగాయి జిల్లా ఎస్ పి డి.జానకి గుర్తు చేశారు.జిల్లా ఎస్పీ డి జానకి, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా వరి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని సూచించారు.ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# ఉన్నత విద్య పొందిన వారే టీచర్స్

**హైదరాబాద్, నవంబర్ 4(మనంన్యూస్):** గవర్నమెంట్ స్కూళ్లలో ఉన్నత విద్య పొందిన వారే టీచర్స్ గా ఉంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని సీతాఫల్ మండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జామై ఉస్మానియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీడీఎల్ వారి సహకారంతో టాయిలెట్ క్లీనింగ్ మిషన్స్, ఫర్నిచర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో అధికశాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం పొందుతున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లు ఉన్నప్పటికీ పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ పాఠశాలలోనే చదువు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలే దేశానికి పట్టుగొమ్మలు. రానున్న రోజుల్లో మరింత పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సమాజం అంతా ప్రభుత్వ స్కూళ్లను మెరుగుపర్చేలా బాధ్యత తీసుకోవాలన్నారు. వివిధ స్కూళ్లలో విద్యార్థులకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం గురించి, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలన్నారు. మన గుడి-మన బడి. అందుకే.. పాఠశాలల్లో పరిశుభ్రత పాటించి, ఆరోగ్యంగా ఉండేలా దోహదపడాలని తెలిపారు. దేశంలో స్వచ్ఛభారత్ కారణంగా అనేక మంది ఆరోగ్యం మెరుగుపడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో ల్యాబ్స్, ఫర్నిచర్ తో పాటు పరిశుభ్రత దృష్ట్యా హైప్రెషర్ టాయ్లెట్ క్లీనింగ్ మిషన్లను అందజేయడం జరుగుతోందని అన్నారు. గవర్నమెంట్ స్కూళ్లలో ఉన్నత విద్య పొందిన వారే టీచర్స్ గా ఉంటారన్నారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల ఒత్తిడికి, మానసిక ఇబ్బందులకు గురికావొద్దు. పిల్లలను గవర్నమెంట్ స్కూళ్లలో చేర్పించాల్సిన బాధ్యతను పేరెంట్స్ తీసుకోవాలన్నారు. ప్రైవేటు స్కూళ్లకు మేం వ్యతిరేకం కాదు.. ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన ఫలితాలు వచ్చేలా రాజకీయ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రతిఒక్కరు చొరవ తీసుకోవాలని తెలిపారు. నవంబరు 8వ తేదీన జరగనున్న దిశ మీటింగ్ లో హైదరాబాద్ నగర అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలలపై అధికారులతో చర్చిస్తామన్నారు. సీతాఫల్ మండి హైస్కూల్ కొత్త బిల్డింగ్ నిర్మాణం, అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో విద్యావ్యవస్థ మెరుగుపర్చుకోవాలని తెలిపారు. 33 సంవత్సరాల తర్వాత దేశంలో కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ప్రాథమిక విద్యకు ప్రాధాన్యతనిచ్చే విధంగా, ప్రోత్సహించేలా మాతృభాషను రక్షించుకునేలా విద్యావిధానంలో సమూల మార్పులు తీసుకొచ్చిందని అన్నారు. హైస్కూల్స్ లో కూడా వివిధ రకాల ఒకేషనల్ కోర్సులను తీసుకువచ్చేలా నూతన విద్యావిధానాన్ని అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలన్నారు.

## విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**దుమ్ముగూడెం, నవంబర్ 4( మనం న్యూస్):** దుమ్ముగూడెం మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు విస్తృతంగా పర్యటించారు .కె.వీరభద్రపురం కేశవపట్నం ప్రాంతాలకు చెందిన చిన్నసన్నకారు రైతుల కోరిక మేరకు దిగువనున్న సుమారు 250 ఎకరాల సాగుకు అవసరపడే నీటికాలువలో పూడిక ఇబ్బందులు తలెత్తడంతో స్థానిక రైతుల ఆకాంక్షమేరకు, వ్యవసాయ అధికారులతో మాట్లాడి త్వరలోనే ఓ పరిష్కారం దక్కేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి పథకం ద్వారా 100% రాయితీపై మంజూరైన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని దుమ్ముగూడెం మండల కార్యాలయంలో సంబధిత అధికారుల తోడ్పాటుతో బొచ్చె, రోహు, బంగారు తీగ సంతతికి చెందిన సుమారు 8,15,700 చేపపిల్లలను 37 పంచాయితీలలోని 120 చెరువులకు సంబంధించిన స్థానిక మత్స్యకారులకు ఎమ్మెల్యే అందచేశారు. లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాలను సందర్శిస్తూ విద్యార్థల చదువు, స్థితిగతులు, నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా విధానం-వసతులు, పిల్లల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వంటగది-తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం ప్రభుత్వ ప్రకృతి-యోగా వైద్యశాల ను సందర్శించి స్థానిక రోగులకు, ప్రజలకు అందుతున్న వైద్య చికిత్సలను అడిగి తెలుసుకునానరు. ఈ కార్యక్రమాలలో దుమ్ముగూడెం మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల
# ఓటర్ల నమోదుకు ఏర్పాట్లు

- **నవంబర్ 06 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు**
- **డిసెంబర్ 30 న ఓటరు తుది జాబితా**
- **కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడి**


**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 4 (మనం న్యూస్)** కరీంనగర్ నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు నమోదు కోసం ఈ నెల ఆరవ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ పమేలా సత్పతిసోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు పై నాలుగు జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ స్థానంతో పాటు, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానం నుండి. ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ సభ్యుల కాలపరిమితి 2025 మార్చి 29 నాటితో ముగియనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్షన్ కమిషన్ అర్హత కలిగిన ఓటర్లకు పేర్ల నమోదు కోసం అవకాశం కల్పిస్తూ సెప్టెంబర్ 30న పబ్లిక్ నోటీసును జారీ చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 16, 25 వ తేదీలలో రెండు పర్యాయాలు పత్రికాముఖంగా కూడా ప్రకటనలు. జారీ చేయడం జరిగిందని అన్నారు. 2024 నవంబర్ 06 వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, ఏఈఆర్టీ కార్యాలయాల్లో నేరుగా కూడా ఓటర్లు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువులోపు దాఖలైన దరఖాస్తులను పరిశీలించిన మీదట నవంబర్ 23న ముసాయిదా ఓటరు. జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 23 వ తారీకు నుండి డిసెంబర్ 09 వ తేదీ వరకు తెలియజేయవచ్చని అన్నారు. 2024 డిసెంబర్ 30 న నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు, దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు జాబితాలో పేర్ల నమోదు కోసం నవంబర్ 06 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తదుపరి ఫిర్యాదులు మరియు అభ్యంతరాలు స్వీకరించు సమయంలో కూడను అర్హులైన వారు ఓటర్లు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చును మరియు ఇట్టి ప్రక్రియ నామినేషన్ చివరి తేది వరకు కూడా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకొనుటకు అవకాశం కల్పించబడు తుంది కావున పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్లు ఫారం-18 లో, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఫారం-19 లో దరఖాస్తులు చేసుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ వెల్లడించారు.



## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

**చేవెళ్ల,నవంబర్ 04(మనం న్యూస్):** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని ఎల్బీనగర్లోని ఆయన చాంబర్లో చేవెళ్ల యువజన కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శివసేన రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. చేవెళ్ల క్రీడా మైదానం అభివృద్ధి గురించి చర్చించారు. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించి క్రీడా మైదానం కు అన్ని విధాల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆయనను కలిసిన వారిలో చేవెళ్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంట రెడ్డి. చేవెళ్ల యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్. చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సుశాంత్. యువ నాయకులు బీర్లు గణేష్ తదితరులున్నారు.

# ప్రైవేటు టీచర్లకు 2 లక్షలఆరోగ్య భీమా



- **పైలెట్ ప్రాజెక్టు కింద గోదావరిఖనిలో ప్రారంభం**
- **ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి**

**గోదావరిఖని,నవంబర్4 (మనంన్యూస్ )** రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తన సొంత నిధులతో 2 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి వెల్లడించారు .సోమవారం గోదావరిఖని పట్టణంలోఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లకు ఉద్యోగ భద్రత తో పాటు వారికి హెల్త్ కార్డుల మంజూరు కై కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ టీచర్ల సంక్షేమం కోసం తన సొంత నిధులతో రెండు లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించివారికి అండగా ఉంటానని అన్నారు.ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు..రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు.ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## నిబంధనలు తుంగలో తొక్కుతున్న వైన్ షాపు యాజమాన్యం




**కోండ మల్లేపల్లి, నవంబర్ 4(మనం న్యూస్ ):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ వైన్ షాప్ లో రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వం వైన్ షాపులను మంజూరు చేసింది. వైన్స్ షాపులు సిండికేట్ గా ఏర్పడి విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తున్నారు నిబంధనల ప్రకారం ఒక షాపునకు ఒక కౌంటర్ మాత్రమే ఉండాలి. కానీ వైన్ షాపుల యజమానులు రెండు కౌంటర్లు ఏర్పాటు చేసుకున్నారు. ముందు కౌంటర్లో ప్రభుత్వ నిబంధన ప్రకారం మద్యం అమ్మకాలు చేస్తూ.. వెనుక కౌంటర్లో బెల్టాపుల నిర్వాహకులకు ఒక బీరుకు అదనంగా పది రూపాయలు ఒక బాటిల్ కి అదనంగా 40 రూపాయలు చొప్పున మద్యం అమ్మకాలు చేస్తున్నారు. ప్రస్తుతం కొండమల్లేపల్లిలో మద్యం అక్రమ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అయినప్పటికీ ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ విషయంపై దేవరకొండ ఎక్సైజ్ సీఐ ను చేరవాణిలో కోరగా వివరాలు కోరడానికి ప్రయత్నం చేయగా చేరవాణి లోకి అందుబాటులోకి రావడంలేదు.. ఎన్నిసార్లు చేరవాణిలో సంప్రదించగా సమాదానం ఇవ్వడంలేదు.

# అభివృద్ధి చేయడంకోసం కృషి

- **తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

**తిరుమలగిరి నవంబర్ 04 మనం న్యూస్:** తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో 60 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి బజారుకు సిసి రోడ్లు, అవసరమున్న చోట సైడ్ డ్రైనేజీలు, నిర్మాణం కోసం మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించానని తెలిపారు. గత ప్రభుత్వం స్మశాన వాటికలు నిర్మాణాలు తప్ప అభివృద్ధి లేదని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని, తిరుమలగిరి మండలాలో తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూలుకు శంకుస్థాపన జరిగిందని చెప్పారు. తిరుమలగిరిలో 30 ఏళ్ల నుండి అమలు కానీ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయించానని, విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం నుండి విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. తాటిపాముల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల్లోని అందరూ నాయకులు పార్టీలకతీతంగా ఏకమై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. తాటిపాముల నుండి గుండాల మండలం వస్తకొండూర్ గ్రామానికి మధ్య బిక్కేర్ వాగు పైన బ్రిడ్జి నిర్మించడానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. బీసీ ఎస్సీ కమ్యూనిటీ హాల్, మహిళా సంఘం భవనాన్ని,



మధునాతన గదులతో పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డి ఈ బాబురావు, ఏ ఈ మహేష్, ఎంపీడీవో లాజర్, ఎంపీవో బీమ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్, పేరాల వీరేష్ కందుకూరు లక్ష్మయ్య, నాయిని కృష్ణ, పులిమామిడి యాదగిరి, నాయిని నర్సయ్య, వై. సుదర్శన్, ఎర్ర యాదగిరి, బోయ పెల్లి కిషన్, సజ్జన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**బూర్గంపాడు, నవంబర్ 4 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో ని వ్యవసాయ మార్కెట్లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో బూర్గంపాడు మండలం మాత్రమే పత్తిని ఎక్కువగా పండిస్తారని, దిగుబడి కూడా ఇక్కడే ఎక్కువని అన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి మద్దతు ధర కింటాకు 7581 రూపాయి కేటాయించినట్లు తెలిపారు. మద్దతు ధర పొందాలంటే సిసిఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకుడు దుగ్గంపూడి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై నూతన పాలసీ అమలు

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





**మెదక్, నవంబర్ 04, మనం న్యూస్ ప్రతినిధి:** ప్రజారోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తామని మంత్రి దామోదర వెల్లడించారు. సోమవారం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 5 పడకల సామర్థ్యంతో రూ. 50.00 లక్షల రూపాయల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని ప్రారంభించారు. నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సాపూర్ పట్టణం మధ్యలో ఉంది. ఇందులో కౌడిపల్లి మొత్తం కలిపి సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆసుపత్రిలో సుమారు 100 మందికి పైగా డయాలసిస్ రోగులు చికిత్స పొందుతున్నారని, 100 మందిలో 22 మంది డయాలసిస్ రోగులు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన వారుగా వివరించారు. ఈ 22 మంది డయాలసిస్ రోగులే కాకుండా సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా, నిమ్స్, హైదరాబాద్, మల్లారెడ్డి ఆసుపత్రుల్లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికొందరు రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. నర్సాపూర్ ప్రాంతానికి త్వరలో ఐసీయూ, ఎన్డీసీ, ట్రామా అత్యవసర శాఖలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వం వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తామన్నారు. అనంతరం మహమ్మద్ నగర్ పిఏసిఎస్ నూతన భవనాన్ని మంత్రి దామోదర ప్రారంభించారు. అదేవిధంగా కౌడిపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్థిరమైన లక్ష్యం ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సమాజం మార్పుకు పునాది పుస్తకం

**మంత్రి దామోదర రాజనర్సింహ ● పదవికి వన్నెతెచ్చే విధంగా పని చేస్తా ● గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి**

**మెదక్, నవంబర్ 04, మనం న్యూస్ ప్రతినిధి :** సమాజం మార్పుకు పునాది పుస్తకము అని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం ఆవరణలో మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ మార్పు కోసం ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని సంపాదించుకోవాలని, సమాజం మార్పుకు పుస్తకం పునాది అని ఆయన అభివర్ణించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర గొప్పది అన్నారు. ప్రతి మనిషికి విద్య ఎంత అవసరమో సంస్కారం కూడా అంతే ముఖ్యమన్నారు. యువకులు అన్ని రంగాల్లో నిష్ణాతులై ఉండాలని ప్రశ్నించేతత్వం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వం పెరిగితే అది చాలా ప్రమాదం అన్నారు. జీవితాంతం నీతో నడిచేది పుస్తకం, ఆ తర్వాతే కుటుంబం అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు కృషి



చేస్తానని ప్రతి ఒక్కరికి పుస్తకం విలువ తెలిసేలా కృషి చేయాలని గ్రంథాలయ చైర్ పర్సన్ ను కోరారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాలలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ గ్రంథాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిరుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థను గాడిలో పెట్టుటకు, యువతను జ్ఞాన సమాజం వైపు మళ్ళించుట కోసం గ్రంథాలయాలు పనిచేస్తాయని ఆ వైపు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆరోగ్య రంగం వివిధ రంగాల అభివృద్ధికి గ్రంథాలయాలు తోడ్పడతాయన్నారు. తనకు విద్యారంగం అంటే ఇష్టమని, పిల్లలంటే చాలా ఇష్టం అన్నారు. తనకు ఇష్టమైన రంగంలో పనిచేయడానికి అవకాశాన్నిచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు దామోదర, సురేఖలకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన అవకాశాన్ని పదవి కాకుండా బాధ్యతగా భావించి గ్రంథాలయాలే కాకుండా ఇతర రంగాల్లో కూడా అందరి అంచనాల మేరకు పనిచేస్తానని పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తారని వాగ్దానం చేశారు. అంతకుముందు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ చిలుముల సుహాసిని రెడ్డిచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా విద్యాధికారి రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రాధాకృష్ణ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నగేష్



**తొగుట, నవంబర్ 04, మనం న్యూస్:** తొగుట మండలం చందాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో హిందీ పండిట్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న దూడం నగేష్ జాతీయస్థాయి రాధాకృష్ణ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సంస్థ నిర్వాహకులు ఆదివారం హైదరాబాదులోని గ్రాండ్ కాంటినెంటల్ హోటల్ లో కార్యక్రమం నిర్వహించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన నగేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ అవార్డుకు తెలంగాణ రాష్ట్రం నుండి 22 మంది ఉపాధ్యాయులు ఎంపిక కాగా అందులో తొగుట మండల చందాపూర్ పాఠశాల నుండి నగేష్ ఎంపికవడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయుడు నగేష్ కు అధ్యాపక బృందం, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రాణాలకు ముప్పు తెస్తున్న ధాన్యం కుప్పలు


- **రోడ్లపై ధాన్యాన్ని ఆరపెట్టొద్దు**
- **పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ**

**సిద్దిపేట, నవంబర్ 04, మనం న్యూస్ ప్రతినిధి:** రోడ్లపై రైతులు ధాన్యం ఆరబోయడం వల్ల వాహనదారులు రాత్రుల సమయాల్లో ధాన్యం కుప్పలను గుర్తించలేక ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని, కావున రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దని పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాల్లో ధాన్యం కుప్పలను గమనించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకొని వారి కుటుంబాల్లో విషాదం మిగులుతుందన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోసి దానిపై నల్ల కవర్ కప్పడం, దాని చుట్టూరా రాళ్ళు పెట్టడంతో చీకట్లో దాన్ని గుర్తించలేని వాహనదారులు ధాన్యం కుప్పలకు ఢీ కొన్ని ఎన్నో ప్రమాదాలకు గురవడంతోపాటు ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. దీనిపై పోలీస్ అధికారులు, సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు రోడ్లపై కాకుండా ఇతర ప్రాంతాల్లో ధాన్యం ఆరబెట్టుకొని ఇతరుల ప్రాణాలకు హాని కలగకుండా చూడాలని సూచించారు.



ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా ఆరబోసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి



కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, నవంబర్ 04, మనం న్యూస్ ప్రతినిధి:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అందిన ఫిర్యాదులను అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 46 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, నవంబర్ 04, మనం న్యూస్:** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని నాగలిగిద్ద మండలం పూసలపాడు చౌరస్తాలో విజయ పత్తి మిల్లులో సోమవారం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పత్తి పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని అన్నారు. క్వింటాల్ పత్తికి రూ. 7521లు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం జరిగిందన్నారు. నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం మద్దతు ధరకు విక్రయించాలన్నారు. కొనుగోలు కేంద్రం దగ్గర ఎలాంటి మధ్యవర్తు లను, దళారులను సంప్రదించకుండా నేరుగా రైతులు పత్తిని విక్రయించాలని రైతులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం పత్తిలోని తేమశాతం ఆధారంగా మద్దతు ధర చెల్లించే పట్టికను పరిశీలించారు. అనంతరం శాలువా పూలమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుండె రావుపట్టిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థినిపై ప్రేమోన్మాది కత్తితో దాడి

- **ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని**
- **పరారీలో ప్రేమోన్మాది**

**మెదక్, నవంబర్ 4, మనం న్యూస్ ప్రతినిధి:** పరీక్ష రాసేందుకు వచ్చిన ఓ విద్యార్థినిపై ప్రేమోన్మాది విచక్షణా రహితంగా కత్తితో దాడి చేసిన సంఘటన మెదక్ పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాదుకు చెందిన దివ్యవాణి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దూరవిద్యలో డిగ్రీ చదువుతుంది. పరీక్షల నిమిత్తం ఆమె అవుసులపల్లిలో బంధువుల వద్ద ఉంటూ పరీక్షలకు హాజరవుతుంది. అయితే కొన్నాళ్ల నుంచి



బెంగళూరుకు చెందిన చేతన్ అలియాస్ కిరణ్ అనే యువకుడు దివ్యవాణిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ప్రేమను అంగీకరించడం లేదని కోపం పెంచుకున్న చేతన్ సోమవారం పరీక్షలు రాయడానికి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చిన దివ్యవాణి వద్దకు వెళ్లి చేతిలో ఉన్న సెల్ ఫోన్ ను పగలగొట్టి అనంతరం తన వెంట తెచ్చుకున్న కత్తితో యువతిపై విచక్షణారహితంగా దాడి చేసి పరారయ్యాడు. యువతి చేతికి గాయమై రక్తస్రావమైంది. అక్కడే ఉన్న స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో ఓ ఆసుపత్రికి తరలించారు. ఘటన విషయం తెలుసుకున్న మెదక్ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. నిందితుడి పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని మెదక్ పట్టణ పోలీసులు వెల్లడించారు.



# ప్రజావాణికి46 ఫిర్యాదులు

**సంగారెడ్డి, నవంబర్ 4 (మనం న్యూస్ ప్రతినిధి):** జిల్లా వ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారం చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం ప్రజావాణి ఐసీసీ జిల్లా కార్యాలయ సముదాయ సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయని స్థానిక సంస్థల చంద్రశేఖర రావు తెలిపారు జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదులను తమ సమస్యలను డిఆర్ఓ పద్మజలకు విన్నవించారు. తమ సమస్యలపై తక్షణమే పరిష్కారాలు చూపాలని ఆర్జీలు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదారులు హాజరయ్యారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర మాట్లాడుతూ తమ సమస్యలను వివరంగా వినిపించిన ప్రతి ఫిర్యాదుని వారి అర్జీలను ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వాటిని పర్యవేక్షించడం సకాలంలో పరిష్కరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను ప్రతి శాఖల వరంగా వారికి చెందిన ప్రతినిధులైన అధికారులకు తప్పనిసరిగా అప్డేట్ చేయాలని పెండింగ్ ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో ముఖ్యంగా ఫిర్యాదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఆర్జీలు పెండింగ్ లో ఉంచకుండా ఏ శాఖ అయిన తమకు సంబంధించిన సమస్యలపై సత్వరమే స్పందించాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సూచించారు.

# మహిళలు మౌనం వీడాలి

**పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ**

**సిద్దిపేట, నవంబర్ 04, మనం న్యూస్ ప్రతినిధి:** తామెదురుకుంటున్న ఇబ్బందులను మహిళలు మౌనం వీడి పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వారి సమస్యలు వెనువెంటనే పరిష్కరించే అవకాశం ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ అన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ ఇతర అవమానాలకు గురైనట్లయితే వెంటనే జిల్లా షీ టీమ్ వాట్సప్ నెంబర్ 87126 67434 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన నూతన చట్టాలు మహిళల రక్షణకు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయని, వాటి ద్వారా మహిళల రక్షణ మరింత పెరుగుతుందని, నిందితులకు కఠిన శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని హాట్ స్పాట్ ల వద్ద షీ టీమ్స్ తో నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఇంత వరకు 37 మంది ఈవ్ టీజర్స్ ను పట్టుకొని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, 37 ఈ పెట్టీ కేసులు నమోదు చేయడం జరిగిందని, షీ టీమ్స్ బృందాలు హాట్ స్పాట్లను 175 సార్లు సందర్శించినట్లు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థినిలు, మహిళలు షీ టీమ్ నెంబర్ ను గుర్తుంచుకోవాలని, అత్యవసర సమయంలో నెంబర్ కు కాల్ చేయడం లేదా డయల్ 100కు కాల్ చేయడం ద్వారా తక్షణ సేవలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఫోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు, బాలికలకు భరోసా సెంటర్, స్నేహిత, మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు అందిస్తున్నాయన్నారు.

# గ్రూప్ -3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- **సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్**



**సిద్దిపేట రూరల్, నవంబర్ 04, మనం న్యూస్:** త్వరలో జరగనున్న గ్రూప్-3 పరీక్షలకు జిల్లాలో పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో టిజిపిఎస్.సి. గ్రూప్ -3 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ అధికారులతో ఆయనసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి జిల్లా రీజియనల్ కో ఆర్డినేటర్ వి.పి. రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిజిపిఎస్.సి. గ్రూప్-3 పరీక్ష నిర్వహణ గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తంగా 37 సెంటర్లలో 13, 408 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. మూడు పేపర్లు నవంబర్ 17వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 30 గంటలకు జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీ పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు హిస్టరీ, పొలిటీ -సొసైటీ పేపర్ -2, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్న 12:30 గంటల వరకు ఎకానమీ డెవలప్ మెంట్ పేపర్ -3 పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు సెల్ఫోన్ లు పరీక్ష కేంద్రంలోకి తీసుకురావడం నిషేధించడం జరిగిందని, రూట్ వారీగా రూట్ అధికారులు ఆయా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయాలని సూచించారు. అధికారులు పరీక్ష కేంద్రాలకు ఒకరోజు ముందుగానే చేరుకోవాలని పరీక్ష రోజు స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్ష పత్రాలను పరీక్ష కేంద్రాలకు పోలీస్ ఎస్కార్ట్ తో తీసుకువెళ్లడం వారి బాధ్యతే అని,బయోమెట్రిక్ విధానం పూర్తిగా చేయాలని సూచించారు. ఎవరైనా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవాలని, పరీక్ష రాయడంలో ఇబ్బంది ఉన్న వారికి టిజిపిఎస్సి మార్గదర్శకాల ప్రకారం (స్క్రైబ్ ఇవ్వడం జరుగుతుందని, పరీక్ష జరిగే 16, 17, 18 తేదీలలో ఎలాంటి కరెంటు కోతలు లేకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్యాధికారులు, ఏఎన్.ఎం., ఆశా వర్కర్లు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీస్ నోడల్ ఆఫీసర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్,తదితరులు పాల్గొన్నారు.

# నార్లాపూర్ లో వరిధాన్యం కొనుగోలు కేంద్రం

- **ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు**

**నిజాంపేట, నవంబర్ 4, మనం న్యూస్:** మండలంలోని నార్లాపూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ దళారుల చేతిలో రైతులు మోసపోవద్దనే లక్ష్యంతో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని, ప్రజలు తప్పనిసరిగా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో అమర్ సేనా రెడ్డి, మారుతి, పంజా మహేందర్, నసిరుద్దీన్, శ్యామలమహేష్, కొమ్మాట సత్యనారాయణ, రాజేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి,నాగరాజు ఏపీఎం రాములు సీసీ లక్ష్మి, విఓఏ లు ఓబి లు గ్రామ మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

- 4 దశలలో 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేత
- నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- 59వ డివిజన్ దానవాయిగూడెంలో సి.సి. కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ఖమ్మం, నవంబర్ 4(మనం బ్యూరో):** అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో పర్యటించి ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం పేదవాడికి ఇళ్లు ఇవ్వలేదన్నారు. గతంలో కాంగ్రెస్ పరిపాలించిన సమయంలో ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ పది జిల్లాల పరిధిలో 19 లక్షల 56 వేల ఇళ్లను వైఎస్ఆర్ చేతుల మీదుగా ఇచ్చారన్నారు. అదే విధంగా నేడు ప్రతి గ్రామంలో గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను ఎంపిక చేసి కేటాయిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తామని, 400 చదరపు అడుగులతో ఇల్లు నిర్మిస్తామని అన్నారు. ప్రభుత్వ సహాయాన్ని నాలుగు దశలలో పునాది వేసినప్పుడు లక్ష రూపాయలు , లెంటల్ లెవెల్ లో లక్షా 25 వేల రూపాయలు, స్లాబ్ దగ్గర ఒక లక్షా 75 వేలు, గృహప్రవేశం సమయానికి మరో లక్ష రూపాయలు లబ్ధిదారులకు నేరుగా అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల ఉంటుందని, నవంబర్ నెలాఖరు నాటికి అర్హుల జాబితా తయారు చేస్తామని అన్నారు. రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రత్యేక యాప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పర్యవేక్షిస్తామన్నారు. నవంబర్ 20 తరువాత గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. గతంలో ప్రారంభించి పూర్తి కాని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కరెంటు, తాగునీరు, వంటి మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారులకు కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహ రావు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, డిఇ మాధవి దేవి, ఏఇ కుమారస్వామి, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.



## రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్లు

- మొదటి విడతలో ఇచ్చేందుకు నిర్ణయం
- రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే అర్హులు
- తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, నవంబర్ 4(మనం న్యూస్): రేషన్ కార్డు లేకపోయినా మొదటి విడతలో పేదోళ్లు, బహు పేదోళ్లు ఇలా కేటగిరిల వారీగా పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని స్పష్టం చేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సోమవారం సమావేశమైయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్షించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలని అప్పుడే స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని చెప్పినట్లు గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వారు పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై నిర్ధాక్షణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆదేశించారు. రాబోవు ఏడాది లోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని.. అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే

**కల్లూరు, నవంబర్ 4( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రతిష్టాత్మకంగా సన్నరకం వడ్లకు 500 రూపాయలు బోనస్ ను ప్రకటించిందని మండలంలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యం క్వింటాకు 500 రూపాయల బోనస్ ను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కొరకు ఇస్తుందని, ప్రతి ఒక్క రైతు ఐకెపి సెంటర్ లోనే వడ్లను విక్రయించి ప్రభుత్వం ఇచ్చే 500 బోనస్ ను వినియోగించుకోవాలని తెలిపారు. రైతుల పండించిన పంటకు ఎలాంటి తరుగు తీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ స్థానిక అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గ్రేడ్1, గ్రేడ్ 2 నాసిరకమంటూ రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దంటూ ఏదైనా సమస్య ఉంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు .కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతని అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఇబ్బందులు ఏమైనా ఉంటే అధికారులను అడిగి తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజదేవి, ఎమ్మార్వో పులి సాంబశివుడు, ఎంపీడీవో, ప్రభుత్వ అధికారులు, ఏవో రూప, చెన్నూరు సొసైటీ సీఈఓ మురళి, కాంగ్రెస్ నాయకులు కాటమనేని వీరభద్రరావు, మూకర విజయరావు, లింగబోయిన పుల్లారావు, కుక్కా వేలాద్రి, ఇనపనూరి ముత్తయ్య మరియు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలి

- లక్ష్యాలను పూర్తిచేసి, సిఎంఆర్, పాటించాలి
- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులు
- మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, నవంబర్ 4(మనం ప్రతినిధి):** రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి లక్ష్యాలను పూర్తిచేసి, సిఎంఆర్ పాటించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోల్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో రైస్ మిల్లర్లు, మిల్లులను నిర్వహించాలని, నిర్దేశించిన ప్రకారం బ్యాంకులకు ఒప్పందాలు సమర్పించాలన్నారు. సీఎంఆర్ డెలివరీ అయిన తర్వాత లారీలను వెంటనే పంపాలని ధాన్యం కొనుగోలు అనంతరం దిగుమతి నివేదికలను వెంటనే సమర్పించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన లక్ష్యాలను సకాలంలో మిల్లర్లు పూర్తి చేయాలన్నారు. ఏ,బి, రిజిస్టర్లు మెయింటైన్ చేయాలని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు.

**కొనుగోలు కేంద్రాలపై వీడియో కాన్ఫరెన్స్**

మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామని, వాటిలో అన్ని వసతులు కల్పిస్తూ సన్న రకాలు, దొడ్డు రకాలు, కేంద్రాలలో మ్యాచ్చర్, చూసి ధాన్యం స్వీకరించాలన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్, తదితర అంశాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, ధాన్యం రవాణా వ్యవస్థలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ప్రతిరోజు నివేదికలు సమర్పించాలన్నారు. పౌరసరఫరాల, వ్యవసాయ, సహకార శాఖలు, గిరిజన కార్పొరేషన్, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని విభాగాలు కలిసి పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అంబరీష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జీడి హస్నిని

- అభినందించిన మంత్రి పొంగులేటి



జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు వివిసి విద్యార్థిని జీడి హస్నిని ఎంపికైంది. విద్యార్థిని జీడీ హస్నిని, వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ సోమవారం రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... హస్నిని జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో కూడా బాగా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వారు అక్టోబర్ నెల 28, 29, 30 తేదీలలో పెద్దపల్లి జిల్లా రామగుండంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటిలలో ఖమ్మం జిల్లా టీమ్ ప్రథమస్థానంలో విజయం సాధించింది. ఈ పోటిలలో అత్యంత ప్రతిభ కనబర్చిన వివిసి స్కూల్ విద్యార్థిని జీడి హస్నినీని 'స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' వారు ఈ నెల 6నుండి 11వ తేదీలలో రాయ్ బరేలి (ఉత్తర ప్రదేశ్)లో నిర్వహించే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికచేశారు. హస్నిని ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ వద్ద శిక్షణ పొంది జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. కోచ్ అక్బర్ అలీని, హస్నీనిని మంత్రి పొంగులేటి అభినందించారు. డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ, స్కూల్ ప్రిన్సిపాల్ హస్నినిని అభినందించి జాతీయ స్థాయిలో కూడా బాగా రాణించాలని ఆకాంక్షించారు.

## మిరప తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**తుంగతుర్తి, నవంబర్04(మనం న్యూస్):** తుంగతుర్తి మండలంలోని రావులపల్లి ఎక్స్‌రోడ్డు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు మిరప తోటలో ఆశించే చీడపీడల నివారణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై సోమవారం అవగాహన కల్పించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సిహెచ్ నరేష్ తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మిరపలో కొమ్మ కుళ్ల తెగులు మరియు ఎండు తెగులు ఆశిస్తుందని వాటి నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో తుంగ తుర్తి డివిజన్ ఉద్యాన అధికారి వి. ప్రనిత, రైతులు భూక్య శంకర్, గుగులోతు బాలాజీ, హేమ, బాస్కర్, యాకూబ్, రవీందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌డబ్ల్యుఈ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వండి

- రోడ్ల నిర్మాణంతో మారుమూల ప్రాంతాల అభివృద్ధి
- ప్రకృతి ఆధారిత పర్యాటకానికి దోహదం
- పెండింగ్ పనులకు తక్షణమే అనుమతులు ఇవ్వండి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- అటవీ, పర్యావరణ మంత్రి, అటవీ శాఖ ప్రభుత్వ కార్యదర్శికి లేఖ

**ఖమ్మం, నవంబర్ 4(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో మంజూరైన రోడ్ల నిర్మాణానికి అటవీ అనుమతులు ఇవ్వాలని అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్లు భవనాల శాఖ మంజూరు చేసిన ఎల్‌డబ్ల్యుఈ (తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి) రోడ్ల నిర్మాణం పనులకు సంబంధించి వివరాలను లేఖలో పొందుపరిచారు. పెండింగ్ రోడ్ల పనులకు సంబంధించి ఆయా ప్రాంతాలలో అటవీ అనుమతులు మంజూరు చేస్తే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మారుమూల ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వాన్ని పట్టుబట్టి ఈ నిధులు తీసుకొచ్చామని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అభివృద్ధికి ఆనవాలుగా నిలిచే రోడ్లతోనే జీవనగమనం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రధానంగా ఎల్ డబ్ల్యుఈ పథకంలో భాగంగా 2018లో ఫేజ్ 1, 2 క్రింద, 2022లో పేస్ 3 కింద రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఈ నిధుల కింద నిర్మాణం చేపట్టిన రోడ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కొన్ని పనులు అటవీ అనుమతులు రాక పెండింగ్లో ఉన్నాయని, తక్షణమే వాటిపై దృష్టి సాధించాలని కోరారు. ఈ రోడ్ల నిర్మాణంతో మారుమూల ప్రాంతాలలో రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని, తద్వారా అభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు. రోడ్ల నిర్మాణం తోనే ప్రగతి బాటపడుతుందన్నారు. నిర్మాణం వలన అత్యవసర పరిస్థితుల్లో సైతం ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. దీనికి తోడు ప్రకృతి సోయగాల మధ్య ప్రకృతి ఆధారిత వినోదాన్ని ప్రోత్సహించేందుకు సులభతరం అవుతుందన్నారు. ప్రధానంగా రహదారుల నిర్మాణంతో సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు పర్యాటకాన్ని ప్రకృతిని ఆస్వాదించేందుకు పెద్ద ఎత్తున ఈ ప్రాంతానికి తరలివస్తారని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయంతో లభిస్తుందని, ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులకు అనేక అవకాశాలు మెరుగుపడతాయని, రోడ్ల నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు యుద్ధ ప్రాతిపదికన ఇవ్వాలని కోరారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా మూడు విడతల్లో 68 రోడ్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. వీటిలో 28 రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, 18 రోడ్లు ప్రోగ్రెస్ లో ఉన్నాయని చెప్పారు. ఆరు రోడ్లు రిజెక్ట్ అయ్యాయన్నారు. ఇంకా 8 రోడ్లకు అటవీ శాఖ అనుమతి రావాల్సి ఉందని తెలిపారు. భద్రాద్రి అభివృద్ధికి రోడ్ల ప్రాముఖ్యత ఎంతో ఉందని తక్షణమే రోడ్ల నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.


## కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్‌లో ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ




**కొత్తగూడెం, నవంబర్ 4(మనం న్యూస్) :** ఈ నెల 2, 3 తేదీల్లో ఖమ్మం నగరం లోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన కాకతీయ యూనిర్సిటీ అథ్లెటిక్స్ పోటీలో తమ విద్యార్థులు పలు విభాగాల్లో రెండు బంగారు , ఒక రజత పతాకాన్ని సాధించినట్లు ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. బికాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ 500 మీటర్ల , 1500 మీటర్ల పరుగు పందెం , రెండు విభాగంలలో బంగారు పతకం సాదించాడు. బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ ప్రేమ్ కుమార్ 10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించినట్లు కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం కళాశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పి.డి కాశిమల్ల రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## తేమ తరుగుదల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- సరుకు కొనుగోలులో జాప్యం తగదు
- ఇల్లందు, వైరా ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, రాందాస్ నాయక్



**కారేపల్లి , నవంబర్ 4 (మనం న్యూస్) :** తేమ, తరుగుదల పేరు తో రైతులను ఇబ్బంది పెట్టవద్దని, ప్రతిరోజు సీసీఐకి వచ్చే సరుకు కొనుగోలులో జాప్యం తగదని వైరా, ఇల్లందు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కోరం కనకయ్య పేర్కొన్నారు. ఇల్లందు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి మండల పరిధిలోని అప్పాయ గూడెం గ్రామపంచాయతీలోని లక్ష్మీ ప్రియా కోటక్స్ జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం నిరంతరం పనిచేస్తుందని, అందులో భాగంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటికీ మండలంలో ప్రారంభమయ్యాయి అన్నారు. రైతులను దృష్టిలో పెట్టుకొని పత్తి కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీసీఐ నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తికి ప్రభుత్వం కనీసం మద్దతు ధర ఒక క్వింటాకు 7521 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. సీసీఏలో పత్తి విక్రయించేందుకు ప్రైవేట్ బయ్యర్లను అనుమతించవద్దని ఆదేశించారు. రైతులకు తేమ, తరుగు అంశాల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు అన్నారు. రైతులకు నగదును సైతం నిర్ణీత గడువులోపు ఖాతాలలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా పలువురు రైతులు తేమ శాతం 20 వరకు ఉండే విధంగా అనుమతించాలని కోరారు. కాగా లక్ష్మీ ప్రియా కోటర్స్ జిన్నింగ్ మిల్లు యజమాని సుంకర రామకోటేశ్వరరావు ఎమ్మెల్యేలకు శాలువా కప్పి పుష్ప గుచ్చాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల తహాశీల్దార్ ఎస్ సంపత్ కుమార్, ఎంపీడీవో జీ సురేందర్, ఏ ఇల్లందు మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి వి సుచిత్ర, గ్రేడ్ 3 కార్యదర్శి ఈ నరేష్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బి రాంబాబు, వైస్ చైర్మన్ బి వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ ఎన్ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ సిబ్బంది మునీర్, లక్ష్మయ్య, రంజిత్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, భానోత్ హిరాలాల్, మర్సకట్ల రోశయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, టిపిసిసి మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సురేందర్ మనియర్, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవ్లా నాయక్, బానోత్ రామ్మూర్తి, మేదరి టోనీ, దారావత్ వినోద్, గుగులోతు బీముడు, ధరావత్ భద్రు నాయక్, కడియాల సుధాకర్, బోళ్ళ రమేష్, మల్లెల నాగేశ్వరరావు, పెద్దబోయిన ఉమాశంకర్, వాంకుడోత్ గోపాల్ నాయక్, ఎండి యాకూబ్ అలీ, ఎండి అనీఫ్, తాజుద్దీన్, షఫీ, బోడ సేట్రా, పచ్చిపాల వెంకట్, గుగులోత్ నాగవేణి పాల్గొన్నారు.

# వాహనాల చోరీ నిందితుల పట్టివేత

- ఖరీదైన బైకులు లక్ష్యంగా దొంగతనాలు
- 27 బైక్ దొంగతనం కేసులను చేదించిన జిల్లా పోలీసు
- వాహనాల విలువ సుమారు 25 లక్షలు
- కోదాడ పట్టణ, మునగాల స్టేషన్లో నమోదైన కేసులు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ



**సూర్యాపేట, నవంబర్ 4(మనంన్యూస్‌ప్రతినిధి):** ద్విచక్ర వాహనాలు దొంగతనం లక్ష్యంగా చోరీలకు తెగ పడుతున్న అంతర్జాతీయ బైక్ దొంగల ముఠా ను పోలీసులు పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.కోదాడ పట్టణ, మునగాల కేసులకు సంబంధించి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నందు కేసు వివరాలు వెల్లడించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ... కోదాడ పట్టణంలో ఖరీదైన బైక్ లను గుర్తు తెలియని వ్యక్తులు వరసగా దొంగతనం చేస్తున్నారని భాదితుల పిర్యాధు పై కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ నంధు నేరం సంఖ్య 353/2024, 451/2023, 360/2024, 359/2024 ప్రకారం బైక్ దొంగతనం కేసులు నమోదైనాయి. ఈ కేసులు దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో అధివారం నాడు సాయంత్రం 4.00 గంటల సమయంలో కోదాడ పట్టణంలో హుజూర్ నగర్ ఫ్లై ఓవర్ దగ్గర కోదాడ పట్టణ సిఐ రాము అతని సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు వాహనాలపై వస్తున్న ఐదుగురిని అనుమానాస్పదంగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగినది. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన అ1- బారి నాగరాజు అలియాస్ గుంటూరు నాగరాజు 28 సం.లు డ్రైవింగ్, ఆంధ్రా రాష్ట్రం పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలం, తంగెడ గ్రామానికి చెందిన అ2 - గుంజి రామాంజనేయులు (23 సం.లు డ్రైవింగ్), అ3 షేక్ కాసినపల్లి బాష (24 సం.లు వ్యవసాయం) , అ4 - గుంజి కృష్ణ (వ్యవసాయం), అ5- తమ్మిశెట్టి వెంకటేష్ (21 సం.లు వ్యవసాయం) అ6 గోపాలకృష్ణ (పరారి) లుగా గుర్తించడం జరిగినది. అదుపులోకి తీసుకున్న 5 గురు నిందితులను విచారించగా ఖరీదైన బైకులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు గతంలో కోదాడ పట్టణంలో రాయల్ ఎన్ఫీల్డ్, ఒక యూనికాన్ ఒక పల్సర్ బైక్ ను దొంగతనం చేసినట్లు విచారణలో తేలింది అదే రీతిలో సూర్యాపేట టౌన్, కోదాడ టౌన్, హుజూర్నగర్, మఠంపల్లి, కాచిగూడ, చైతన్యపురి, ఎల్బీనగర్, దామేరచర్ల, నరసరావుపేట, రెంటచింతల, మాచర్ల, రాజుపాలెం, నకిరేకల్లు(అద్దంకి) పోలీస్ స్టేషన్ల పరిధిలో బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు తేలడంతో నిందితులను అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు ఎ-1 నాగరాజు సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండల పరిధి మట్టపల్లి గ్రామంలో బైక్ మెకానిక్ షాపు నిర్వహిస్తూ చాకచక్యంగా బైక్లను దొంగతనం చేసేవాడు. మట్టపల్లి ప్రక్కనే ఉన్నఆంధ్రా ప్రాంత తంగెడ గ్రామానికి ఇతనివద్దకు ఎ2, ఎ3, ఎ4 లు బైక్ రిపేర్ చేయించుకునే వారు. నాగరాజు దొంగిలించిన రాయల్ ఎన్ఫెల్ బైకులను ఎ2, ఎ3, లకు అమ్మినాడు. వీరి మధ్య పరిచయం ఏర్పడి ఎ2, ఎ3, ఎ4 లు బైక్ వైర్ కట్ చేసి బైక్ దొంగిలించడం నేర్చుకున్నారు. అప్పటి నుండి ఎ1, ఎ2, ఎ3, ఎ4, ఎ5 లు 5 గురు నిందితులు కలిసి బైక్ దొంగతనాలు చేస్తున్నారు. నాగరాజును అదుపులోకి తీసుకుని కోదాడ టౌన్ లో రాయల్ ఎన్ఫీలడ్స్ బైక్ దొంగతనం కేసులో అరెస్ట్ చేయడం జరిగినది. నాగరాజు పై గతంలో హైదరాబాద్ పరిధిలో 05 కేసులు ఉన్నాయి.నింధితుల నుండి 22 లక్షల విలువగల 21 బైక్స్ రాయల్ ఎన్ఫిల్ 6, యూనికాన్ 7 పల్సర్ 5, హెచ్ఎఫ్ డీలక్స్ 2, షైన్ 1 బైక్ లను సీజ్ చేయడం జరిగినది. 5 గురు నింధితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది. ఈ కేసులో భాగా పని చేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్,ఇఖి ఖిఐ శ్రీకాంత్ మరియు సిబ్బందిని, కోదాడ పట్టణ సిఐ రాము, కోదాడ టౌన్ స్టేషన్ సిబ్బంది టెక్నికల్ టీం సిబ్బందిని, కేసు పర్యవేక్షణ చేసిన డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డిని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ రివార్డ్స్ అందించి అభినంధించారు.

**మునగాల స్టేషన్ కేసు వివరాలు**

ఈ సవత్సరం జూలై నెలలో మునగాల మండల పరిధి ముకుందాపురం గ్రామంలో పల్సర్ బైక్ దొంగతనం చేసినారు అని క్రేన్ డ్రైవర్ కుంచం రాజు మునగాల పోలీస్ స్టేషన్ నందు పిర్యాధు చేసినారు ఈ పిర్యాధు మేరకు నేరం సంఖ్య 239/24 ప్రకారం కేసు నమోదు చేయడం జరిగినది. ఈ కేసు దర్యాప్తు లో ఉన్నది. విచారణ జరుగుతుండగా ఆదివారం మధ్యాహ్నం 3.00 గంటలకు మునగాల ఎస్త్స ప్రవీణ్ తన సిబ్బందితో కలిసి ముకుందాపురం గ్రామ బస్ స్టేజీ వద్ద వాహన తనిఖీ నిర్వహించి, 16:00 గంటలకు ఒక మోటారు సైకిల్లో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కోదాడ నుండి సూర్యాపేట వైపు వెళ్తున్నారు. వారిని ఆధుపులోకి తీసుకుని విచారించడం జరిగినది. ఆంధ్రా రాష్ట్రం గ్రాఖీఖ జిల్లా కంచికచర్ల మండలానికి చెందిన వారీగా గుర్తించడం జరిగినది. ఎ-1 మెచ్చర్ల శ్రీను (22 సం.లు, క్యాతరింగ్ వృత్తి) ,ఎ-2 అలుగుల తరుణ్ (20 సం.లు లారి క్లీనర్), ఎ-3 కొంక చిన్ను కోడి (19 సం.లు దుకాణం) ముగ్గురు ముకుందపురం గ్రామంలో పల్సర్ బైక్ దొంగతనం చేయినట్లు ఒప్పుకున్నారు. అల్లాగే కోదాడ పట్టణంలో 3 బైక్స్ దొంగతనం, పెనుములూరు గ్రఖీ పరిధిలో 1 బైక్, విజయవాడ 5వ టౌన్ లో 1 బైక్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వీరి నుండి 5 పల్సర్ బైక్ లు, ఒక ద్విచక్ర బైక్ స్వాదినం చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగినది. ఎ1 మెచ్చర్ల శ్రీను ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నంధు పనిచేసేవాడు మరియు క్యాటరింగ్ పని చేసేవాడు సంపాదించే డబ్బులు జల్సాలకు సరిపోక డబ్బులు ఎలాగైనా సంపాదించాలని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నంధు పరిచయమైన స్నేహితుడు అ2 తరుణ్, మరో అ3 స్నేహితుడు చిన్ను లతో కలిసి ముకుందాపురం, కోదాడ ప్రాంతంలో బైక్స్ దొంగతనాలు చేశారు. నింధితులు వారి జల్సాల కోసం డబ్బు సంపాదించడం లక్షంగా రోడ్లపై, ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైక్స్ ను టార్గెట్ చేసి దొంగతనం చేసేవారు. దొంగతనం చేయగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారు. నిందితుడు అ2 పై గతంలో ఖమ్మం జిల్లా మధిర, గ్రాఖీఖజిల్లా కంచికచర్ల పోలీస్ స్టేషన్న నందు 2 బైక్ దొంగతనం కేసులు నమోదైనాయి. ఈ కేసు చెదనలో బాగా పని చేసిన మునగాల ఖిఐ ప్రవీణ్ కుమార్, మునగాల పోలీస్ స్టేషన్ సిబ్బందిని, కోదాడ టౌన్ పిఎస్ టెక్నికల్ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ను, కానిస్టేబుల యల్లారెడ్డి, సతీష్ లను, కేసు పర్యవేక్షణ చేసిన మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి లను ఎస్పీ రివార్డ్స్ ఇచ్చి అభినందించారు.

## మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

**నేరేడుచర్ల, నవంబర్ 11 మనం న్యూస్:** గ్రామాల అభివృద్ధికి సొంత నిధులు ఖర్చుపెట్టి గ్రామాలను అభివృద్ధి చేశామని చేసిన పలకు డబ్బులు అడిగితే డబ్బులు ఇవ్వకపోగా అరెస్టు చేశారని మాజీ సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. చలో హైదరాబాద్ ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడి పిలుపుని అందుకొని వెళుతుండగా నేరేడుచర్ల మండలం సర్పంచ్ ల ను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించిన పోలీస్ సిబ్బంది,ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం జిల్లా నాయకులు పల్లెపంగు నాగరాజు మాట్లాడుతూ,మా సొంత డబ్బులతో గ్రామాలలో అభివృద్ధి పనులకు పెట్టుబడి పెట్టి అప్పుల పాలు అయ్యామని సర్పంచ్ లా పెండింగ్ బిల్లులను వెంటనే, విడుదల చేయాలని కోరారు. బిల్లులు రాక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఈరోజు తెలంగాణలో సర్పంచుల దుస్థితి దయనీయంగా మారిందని తెలిపారు. ఇకనైనా మా సర్పంచుల యొక్క ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకొని ఆత్మార్పణం కాకుండా ప్రభుత్వమే అండగా ఉండి నిధులను విడుదల చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ దీన్నె మాజీ సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్ మూర్తి, చిల్లేపల్లి మాజీ సర్పంచ్ కొణిదల మనోజ్ కుమార్,కందుల వారి గూడెం మాజీ సర్పంచ్ వేము ప్రియాంక అనంత రెడ్డి, రోల్లవారిగూడెం మాజీ సర్పంచ్ షేక్ హసేన్,బూర్గులతండా మాజీ సర్పంచ్ బానోతు రోజా నాగు నాయక్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

**హుజూర్ నగర్, నవంబర్ 4,(మనం న్యూస్):** కార్తీక మాసం పురస్కరించుకొని వేలాదిమంది భక్తులు హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు ప్రముఖ ఆలయాలను సోమవారం సందర్శించారు.కార్తీకమాసం తొలి సోమవారం కావడంతో వేకువజామునే ప్రధాన ఆలయాల్లోని కోనేర్లల్లో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. గంటల కొద్ది క్యూలో నిల్చొని ప్రధాన ఆలయాల్లో స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాల కు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడం తో పలు ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తులు పరమ పవిత్రంగా భావించే కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలోని శివాలయంకు భక్తులు పోటెత్తారు.

### షెడ్యూల్ కులాల విద్యార్థులకు సకాలంలో

# ఉపకార వేతనాలు ఇవ్వాలి

- పోస్ట్మెట్రిక్ ఉపకార వేతనాలు ఎంతో ఉపయోగపడతాయి
- విద్యార్థులు కష్టపడి చదివి మంచి స్థాయిలో ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ, నవంబర్ 4 (మనం ప్రతినిధి):** షెడ్యూల్ కులాల విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పులు తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలపై జారీచేసిన నూతన విధివిధానాల పై జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్, శాఖధిపతులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల జారీకై నూతన గైడ్ లైన్స్ ను జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పోస్టుమెట్రిక్ విద్యను అభ్యసించే షెడ్యూల్ కులాల విద్యార్థులకు 40% డైట్ చార్జీలను పెంచిన దష్ట్యా, ఉపకార వేతనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దష్టిలో ఉంచుకొని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్, అదే విధంగా షెడ్యూల్ కులాల శాఖలకు సంబంధించిన అధిపతులు చిత్తశుద్ధితో పనిచేసి విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించాలని కోరారు.ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం జారీచేసిన నియమ, నిబంధనలను జాగ్రత్తగా చదివి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే నివత్తి చేసుకోవాలని ఆమె కోరారు .పేద విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల వారి జీవన పరిస్థితులు మారే అవకాశం ఉందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు, సమాజంలో మంచి స్థానంలో ఉండేందుకు ఎంతో మందికి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్ సి అభివద్ధి శాఖ డిడి ,జిల్లా పరిశ్రమల శాఖ జెడి కోటేశ్వరరావు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి రమణ రావు ఎల్డియం శ్రామిక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస నాయక్ ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్ శ్రవణ్ కుమార్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నుండి వినయ్ కష్ణ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు

# పేద ప్రజలకు అండగా ఎర్రజెండా

**తుంగతుర్తి, నవంబర్ 4 (మనం న్యూస్):** ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూనే,సమసమాజ స్థాపనకు ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో ఏర్పాటుచేసిన పార్టీ 8వ మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు పేద ప్రజలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని అన్నారు. కార్మిక ప్రజావ్యతిరేక మతోన్మాద నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా హక్కుల సాధనకై సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశంలో భూ సమస్యను ఎజెండాగా చేసుకొని తమ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించి రైతులు శ్రామిక వర్గం పక్షంగా పోరాడుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి మతోన్మాదం,నిరుద్యోగం, అవినీతిని పెంచి పోషిస్తూ దేశంలో ప్రజాస్వామ్యం, పౌర హక్కుల పై దాడులు చేస్తుందని అన్నారు. కార్పొరేట్ సంస్థలు పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం రైతులు, దళిత బలహీన వర్గాల ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ హక్కులు హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సూచించారు. ఎన్నికల సమయంలో అమలుకు సాధ్యం కానీ హామీలు ఇస్తూ, గెలిచిన అనంతరం హామీలను విస్మరిస్తున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో ఓటర్లు ఎన్నికలు ముగిసిన తర్వాత దొరలు గుర్తుకొస్తారని పేర్కొన్నారు.ఎన్నో త్యాగాల చరిత్ర కలిగిన సిపిఎం ను తెలిసో తెలియకో వీడిన పూర్వ కమ్యూనిస్టులందరు తిరిగీ మాతృ సంస్థలో చేరాలని కోరారు.బూర్జువా వర్గ పార్టీలు అధికారం కోసం లేని పోనీ వాగ్దానాలు చేసి అధికారం లోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు అమలు చేయలేక గుప్పి గంతలు పడుతున్నాయని ఆయన అన్నారు.సిపిఎం అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్నారని అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కుల మత ప్రాంతీయ విభేదాలు సృష్టించి ప్రజల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని అన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని,పేదల కొనుగోలు శక్తి తగ్గి కార్పొరేటు ఆదాయలు రెట్టింపు అయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.లేకుంటే పోరాడక తప్పదనారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ కోట గోపి కందాల శంకర్ రెడ్డి పులుసు సత్యం అరవపల్లి మండలాధ్యక్షులు శ్రీనివాస్ పార్టీ సీనియర్ నాయకురాలు తాటి విజయమ్మ పల్లా సుదర్శన్ ఓరుగంటి అంతయ్య ఎనగందుల విష్ణుమూర్తి ఎల్లయ్య యాదగిరి దేవరాజ్ వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# మాజీ సర్పంచుల అరెస్ట్

**పెన్‌పహాడ్, నవంబర్04(మనం న్యూస్):** తాజీ మాజీ సర్పంచులు వారి ఐదు సంవత్సరాల పాలనలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని రాష్ట్రంలో గత పది నెలల క్రితం ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్‌లో నిరసన తెలియజేడానికి వెళ్లవల్సిన మాజీ సర్పంచులకు బదులుగా వారి భర్తలు డూప్లికేట్ మాజీ సర్పంచ్‌లకు బదులుగా గత ఐదు సంవత్సరాల గ్రామపంచాయతీ పాలనలో సర్పంచ్‌లుగా చలామణి కావడంతో పాటు పదివి కాలం ముగిసిపోయి పది నెలలు అవుతున్నప్పటికి కనీసం వారి పెండింగ్ బిల్లుల సమస్యల పరిష్కారానికి నిరసన తెలిపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిస్తే మండలంలో కొందరు మాజీ సర్పంచ్ల భర్తలు నిరసన కార్యక్రమానికి బయలుదేరడం గమనర్హాం. ఇదిలా జరుగుతుంటే కనీసం నాయకులు ఎవరో మాజీ సర్పంచ్లు ఎవరో తెలియని పోలీస్ సిబ్బంది మాజీ సర్పంచుల భర్తలు నిరసన కార్యక్రమానికి వెళుతుంటే వారిని అరెస్టు చేయడం శోచనీయం. ఈఅరెస్టులు నిజమైనవా..కావా అనే సందిగ్దంలో గమనిస్తున్న మండల ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. పదవులు పోయిన తర్వాత కూడా వారే సర్పంచుల అని వీస్తు పోతున్నారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ నెమ్మది నగేష్ తప్ప మిగిలిన వారు వారి భార్యలు సర్పంచ్లు అయితే వారు సర్పంచులుగా చలామణి ఐనవారే ఇది ఎంత వరకు సమాంజసమో వేచి చూడాల్సిందే. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులుగా చలామనవుతున్న నాయకులు బొల్లక బొబ్బయ్య, బండి రామకృష్ణారెడ్డి, భూక్య రవీందర్, కొండేటి సుధాకర్, భూక్యా సైదా వీరిని అరెస్ట్ చేసిన పోలీసులు స్టేషన్ హౌస్ అధికారి అంగోతి యాదగిరి, సిబ్బంది రవినాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

### పేట పోలీస్ సబ్ డివిజన్

# కార్యాలయం ప్రారంభించిన మంత్రి



**సూర్యాపేట, నవంబర్ 4(మనం ప్రతినిధి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా డీఎస్పీ కార్యాలయాన్ని ఐజి రమేష్ రెడ్డి ఐపీఎస్, ఐజి సత్యనారాయణ ఐపీఎస్, జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి సోమవారం రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు ప్రారంభోత్సవానికి ముఖ్యఅ తిథిగా వచ్చిన మంత్రికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం చేయడం జరిగినది ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. ఈ పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయ ఏర్పాటుకు 70 లక్షల పోలీస్ హౌజింగ్ నిధులు, 20 లక్షల పంచాయి తిరాజ్ శాఖా నిధుల నుండి నిర్మించడం జరిగిందని తెలిపారు పోలీస్ శాఖ క్రమశిక్షణ కలిగిన శాఖ అని వృత్తి నిర్వహణలో ఎంతోమందికి సేవలు చేయడంలో పోలీస్ వారు ముందుంటున్నారని కొనియాడారు. సమాజంలో శాంతిభద్రతల రక్షణలో పోలీసు సిబ్బంది పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటలు శ్రమిస్తున్నారని రాష్ట్ర పోలీసు సిబ్బందికి అభినం దనలు తెలియజేస్తున్నానన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీసు ప్రథమ స్థానంలో ఉన్నదని అన్నారు. రాష్ట్రంలో పోలీస్ శాఖకు అవసరమైన మౌలిక సదుపాయాలని ఏర్పాటు చేయడంలో నిధులు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి గారి తో మాట్లాడి కృషి చేస్తానని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ పోలీస్ స్టేషన్లు అనంతగిరి, చింతలపాలెం, పాలకీడు, మద్దిరాల, నాగారం పోలీస్ స్టేషన్లకు నూతన భవనాలు నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో పోలీస్ భవనాల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌజింగ్ సొసైటి కృషి చేస్తున్నది అని తెలిపినారు. పోలీస్ హౌసింగ్ సొసైటీ ఉత్తమంగా పనిచేయడానికి ఆర్థిక సదుపాయాలు కల్పించడానికి నిధులు ఇప్పిస్తామని తెలిపారు. సర్వ మత ప్రార్థనలు నిర్వహించి నూతన కార్యాలయంలో డి.ఎస్.పి రవి కుర్చీలో కూర్చోబెట్టి పుష్పగుచ్చం అందజేసి మంత్రి అధికారులు శుభా కాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ పోలీస్ హౌసింగ్ ఐజి రమేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ ఐఏఎస్ గారు, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అదనపు ఎస్పీ లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ లు రవి, శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఛైర్మెన్ వేణారెడ్డి, సూర్యాపేట డివిజన్ సీఐ లు, ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి

**తిరుమలగిరి, నవంబర్04(మనం న్యూస్):** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సింరెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తూ ఉపాధ్యాయులను కోరారు. ఈసందర్భంగా జంగయ్య మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో కింద జీతాలు రావాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. సంజీవకుమార్, హెచ్ఎం దామర శ్రీనివాస్, టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్. సోంబాబు, జిల్లా కోశాధికారి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి సున్నపోజు సోమయ్య, వెంకటయ్య, సోమయ్య, యాదయ్య, శ్రీనివాసచారి, ఎల్లయ్య, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి, నవంబర్ 4(మనం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమం తరావు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 48 ఆర్జీలను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 24, మున్సిపాలిటీ 5, జిల్లా పంచాయతీ అధికారి 5, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, సర్వే ల్యాండ్ రికార్డ్ 2, ఎక్సైజ్ శాఖ, సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, మైనింగ్ శాఖ, వైద్య శాఖ, హౌసింగ్, ఆర్.డబ్ల్యూ.ఎస్, పోలీస్ శాఖ, ఆర్టీసీ కు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధి కారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.






# ఆర్డర్లో నేనున్నా.. కంగారు పడేవాడినే



**మనం స్పోర్ట్స్ డెస్క్:** భారత్ స్వదేశంలో మూడు టెస్టుల సిరీస్ను కోల్పోయి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ సందర్భంగా ఆసీస్తో (ఖ్ఖి రిటఖ్యా) ఐదు టెస్టులు ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు చేరుకొనేందుకు ఇరు జట్లకూ ఈ సిరీస్ అత్యంత కీలకం. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో ఆసీస్, భారత్ ఉన్నాయి. గత రెండుసార్లు ఆస్ట్రేలియాను టీమ్ఇండియా ఓడించిన సంగతి తెలిసిందే. హ్యాట్రిక్ కొట్టేందుకు వస్తోన్న భారత్కు అడ్డుకట్ట వేస్తామని ఇప్పటికే ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ వ్యాఖ్యానించాడు. తాజాగా ఆసీస్ మాజీ ఆటగాడు డేవిడ్ వార్నర్ (ఖ్రిజీఖ్ గ్బిట్బుట) కీలక వ్యాఖ్యలు చేశాడు. పెద్దగా ఫామ్లో లేని భారత బ్యాటర్లను ఆస్ట్రేలియా బౌలింగ్ తీవ్రంగా ఇబ్బందిపెట్టడం ఖాయమని పేర్కొన్నాడు. ఒకవేళ తాను కూడా టీమ్ఇండియా బ్యాటింగ్ ఆర్డర్లో ఉండి ఉంటే తప్పకుండా కంగారుపడేవాడినని వ్యాఖ్యానించాడు. తొలి టెస్టులో భారత్ను 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్ను వార్నర్ ప్రశంసించాడు. అద్భుతమైన బౌలింగ్తోపాటు కీలక క్యాచ్లను అందుకొన్నారని కొనియాడాడు. ''శ్రీలంకతో సిరీస్ ఓడిన న్యూజిలాండ్ నుంచి ఇలాంటి ప్రదర్శన ఊహించలేదు. భారత్తో తొలి టెస్టులో మంచి క్యాచ్లను అందుకొని వారి ఉద్దేశం ఏంటో చెప్పకనే చెప్పింది. క్లిష్టమైన క్యాచ్లను పట్టుకోవడం వల్ల మ్యాచ్లో పైచేయి సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. కివీస్ చివరి టెస్టు వరకూ ఇదే దూకుడు కొనసాగించింది. భారత్లో గెలవడం చాలా కష్టమని తెలుసు. ఇప్పుడు అదే ఆస్ట్రేలియా క్రికెటర్లకూ హెల్ప్ అవుతుంది. స్వదేశంలో మూడు టెస్టుల సిరీస్ను ఓడిన భారత జట్టు ఆసీస్కు (ఖ్ఖి రిటఖ్యా) రానుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ పేస్ ఎటాక్ కలిగిన ఆస్ట్రేలియాను ఎదుర్కోవడం భారత్కు కష్టమే. అదే సమయంలో వరల్డ్ క్లాస్ స్పిన్నర్ మాకు ఉన్నాడు. ఒకవేళ నేను కూడా భారత్ బ్యాటింగ్ ఆర్డర్లో ఉండుంటే.. ఆసీస్ బౌలింగ్ దళాన్ని చూసి కంగారుపడేవాడినే. భారత్పై ఆధిపత్యం ప్రదర్శించాలంటే మా టాప్ ఆర్డర్ భారీగా పరుగులు చేయాల్సిందే. షమీ (ఇప్పుడు స్క్వాడ్లో లేడు) వేగంగా కోలుకొని ఆసీస్ వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. అతడిని ఎదుర్కోవడం చాలా కష్టం. ఇక బుమ్రా (ఆఖుభ్బుజి) గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అతడితోపాటు సిరాజ్ ఆసీస్ పిచ్లపై చెలరేగుతాడు. వారిద్దరిని తట్టుకొని ఆసీస్ బ్యాటర్లు నిలదొక్కుకుంటే పరుగుల వరద పారించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గత రికార్డులను పట్టించుకోకుండా ఆడాలి. ఆసీస్ గడ్డపైనే వారు విజేతలుగా నిలిచి ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. ఇక్కడ ఆ జట్టు చాలా బాగా క్రికెట్ ఆడిన సందర్భాలూ ఉన్నాయి'' అని వార్నర్ వెల్లడించాడు.

# ఐపీఎల్ 2025 మెగా వేలం.. వేదిక, డేట్లు?

## రియాద్ లో మధ్యాహ్నం సమయంలో వేలం

## నవంబర్ 24, 25 తేదీల్లో నిర్వహించే ఛాన్స్




**మనం స్పోర్ట్స్ డెస్క్:** మెగా వేలం నిర్వహణపై బీసీసీఐ ఏర్పాట్లను చురుగ్గానే చేస్తోంది. నవంబర్ నాలుగో వారంలో నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (2025) రిటెన్షన్ ఇప్పటికే ముగిసింది. ఫ్రాంచైజీలు గరిష్ఠంగా ఆరుగురిని రిటైన్ చేసుకున్నాయి. అలాంటి జట్లకు రైట్ టు మ్యాచ్ ఆప్షన్ ఉండదు. మిగిలిన జట్టు సభ్యులను మెగా వేలంలో కొనుగోలు చేయనున్నాయి. వచ్చే మూడేళ్ల కాలానికి ఆటగాళ్లను దక్కించుకుంటాయి. అయితే, ఈ మెగా వేలం ఎప్పుడు? ఎక్కడ? నిర్వహిస్తారనేది ఆసక్తికరంగా మారింది. దుబాయ్ వేదికగా క్రితం సారి వేలం పాట జరిగింది. ఈసారి మాత్రం సౌదీ అరేబియా రాజధాని రియాద్ వేదికగా నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆక్షన్ను నవంబర్ 24, 25 తేదీల్లో నిర్వహించే ఛాన్స్ ఉందని ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. అయితే, అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది. నవంబర్ 22 నుంచి భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ టెస్టు మధ్యలోనే ఐపీఎల్ వేలం నిర్వహిస్తారని తెలుస్తోంది. డిస్నీ హాట్స్టార్ వేదికగా ఆక్షన్ను ప్రత్యక్షప్రసారం కానుంది. ఆసీస్ టైమింగ్కు ఎలాంటి ఇబ్బంది రాకుండా... రియాద్లో మధ్యాహ్నం సమయంలో వేలం నిర్వహిస్తారని సమాచారం. ఈసారి ఐపీఎల్ మెగా వేలంపై ఆసక్తి పెరిగిపోవడానికి కారణం భారత స్టార్లు ఉండటమే. రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, అర్షదీప్ సింగ్, ఇషాన్ కిషన్, సిరాజ్ తదిత రులు తమ లక్ను పరీక్షించు కోనున్నారు. దూకుడు మీదున్న రిషభ్ను ఎవరు సొంతం చేసుకుంటారనే దానిపైనే అభిమానుల దృష్టి ఉంది. వేలంలో భారీ మొత్తం అతడే సొంతం చేసుకుంటాడనే అంచనాలు ఉన్నాయి. కనీసం రూ. 25 కోట్లు దక్కించుకుంటాడని భావిస్తున్నారు. పాక్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ ఓ అడుగు ముందుకేసి రూ. 50 కోట్లు అతడికే ఇవ్వాలని చెప్పడం గమనార్హం. కేఎల్ రాహుల్ కూడా రూ. 20 నుంచి రూ. 25 కోట్లు సొంతం చేసుకుంటాడని భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు.





## రిటైర్మెంట్ ప్రకటించిన వృద్ధిమాన్ సాహా..



భారత స్టార్ వికెట్ కీపర్, బ్యాట్స్మెన్ వృద్ధిమాన్ సాహా అన్ని రకాల క్రికెట్కు గుడ్బై చెప్పాడు. ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీ సీజన్ తనకు చివరిదని ప్రకటించాడు. 40 సంవత్సరాల సాహా టెస్టుల్లో బెస్ట్ వికెట్ కీపర్గా ప్రశంసలు అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీ సీజన్ తనకు చివరిదని ప్రకటించాడు. 40 సంవత్సరాల సాహా టెస్టుల్లో బెస్ట్ వికెట్ కీపర్గా ప్రశంసలు అందుకున్నాడు. ఇంటర్నేషనల్ క్రికెట్లో ఆడింది తక్కువే అయినా.. తన ఆటతీరుతో అందరి హృదయాలను గెలుచుకున్నాడు. సోషల్ మీడియా వేదికగా క్రికెట్కు రిటైర్మెంట్ చెబుతున్నట్లు ప్రకటించారు.

## మళ్లీ ప్రేమలో గబ్బర్..?



నిద్ర పట్టడం లేదు సాయం చేయండం'టూ మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ రాత్రి 10:30 గంటలకు పెట్టిన పోస్ట్ అభిమానులను ఒకింత కలవరపెట్టింది. సోమవారం ముంబై విమానాశ్రయానికి వచ్చిన ధావన్ను కెమెరావాళ్ల కంట్లో పడ్డాడు. ఇంకేముంది.. కెమెరాలన్నీ అతడివైపే తిరిగాయి. అంతలోనే ఓ మహిళా ధావన్ వచ్చిన కారులోంచి దిగింది. అయితే.. టీషర్ట్, కళ్లద్దాలతో తళుక్కుమన్న ఆ విదేశీ వనిత ఎవరికీ అనుమానం రాకుండా కొంచెం పక్కకు వెళ్లి నిల్చొంది. ధావన్ కూడా ఏమీ తెలియనట్టుగా యాక్ట్ చేశాడు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి విమానాశ్ర యం లోపలికి వెళ్లారు. అయితే.. ఆ సదరు మహిళ ఎవరనేది మాత్రం తెలియలేదు.

## వైట్ బాల్ క్రికెట్ అప్రోచ్.. టెస్టులకు పనికిరాదు



సొంతగడ్డపై తొలిసారిగా టెస్టు సిరీస్ను 0-3 తేడాతో అవమానకర రీతిలో ఓడటంతో టీమ్ఇండి యాపై విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ముఖ్యంగా వేళ్లన్నీ సారథి రోహిత్ శర్మ వైపే చూపిస్తున్నాయి. ఈ సిరీస్లో పేలవమైన ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరి చాడు అతడు. గత కొంతకాలంగా టెస్టుల్లో ఫామ్ లేక ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ ఎక్కడ తప్పులు చేస్తున్నాడో అతడి సహచరు డు దినేశ్ కార్తిక్ వివరించాడు. పలు సలహాలూ ఇచ్చాడు. రోహిత్ టెస్టుల్లో గత 10 ఇన్నింగ్స్లో చేసిన పరుగులు 133 మాత్రమే. దూకుడుగా ఆడేందుకు వెళ్లి వికెట్ సమర్పించుకుం టున్నాడు. న్యూజిలాండ్తో జరిగిన ఆఖరి టెస్టు రెండో ఇన్నింగ్స్లో పెద్ద షాట్ ఆడేం దుకు ప్రయత్నించి పెవిలియన్ చేరా డు. దీనిపై డీకే స్పందిస్తూ.. ఇలాంటి అప్రో చ్ వైట్ బాల్ క్రికెట్లో ఆరంభంలో అతడికి గొప్ప ఫలితాలిచ్చిందేమో కానీ.. టెస్టుల్లో తన వైఖరిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించాడు. ఆ కంఫర్ట్ జోన్ నుంచి రోహిత్ బయటకు రావాలని.. టెస్టుల్లో పెద్ద షాట్లు ఆడకుండా ఉండాలని కార్తిక్ పేర్కొన్నాడు.




## దేవరకొండ సినిమాలో హాలీవుడ్ నటుడు?





శ్యామ్ సింగ రాయ్ ఫేమ్ 'రాహుల్ సంకృత్యాన్' దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే, తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో హాలీవుడ్ సినిమా 'ది మమ్మీ'తో పాపులరైన ఆర్నాల్ వోస్లూ ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. 1854-78 మధ్య కాలంలో జరిగే ఈ కథలో విజయ్ దేవరకొండ పాత్ర తర్వాత ఆయన క్యారెక్టర్కే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని టాక్. ఆర్నాల్ వోస్లూ లాంటి స్టార్ విజయ్ దేవరకొండ సినిమాలో నటిస్తే కచ్చితంగా ఈ సినిమాకి చాలా బాగా ప్లస్ అవుతుంది. కాగా ఈ మూవీ షూటింగ్ 2025 జనవరి నుంచి స్టార్ట్ అయ్యే అవకాశం ఉంది. 'రాహుల్ సంకృత్యాన్' దర్శకత్వంలో న్యాచులర్ స్టార్ నాని హీరోగా వచ్చిన శ్యామ్ సింగ రాయ్ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. దీంతో, విజయ్ దేవరకొండ సినిమా పై కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

# కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్

మనం EXCLUSIVE INTERVIEW

**చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ధూం ధాం ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుని రిలీజ్కు రెడీ అయ్యింది. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్టైనర్గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కు రాబోతోంది. ఈ నేపథ్యంలో ధూం ధాం సినిమా హైలైట్స్ను హెబ్బా పటేల్ మీడియాతో పంచుకుంది.**

- డైరెక్టర్ సాయి రాజేశ్ గారు ఒకరోజు ఫోన్ చేసి ధూం ధాం ప్రాజెక్ట్ గురించి చెప్పారు. రైటర్ గోపీ మోహన్ దగ్గర కథ ఉంది. మీకు నచ్చితే చేయండి అన్నారు. నేను కథ విన్నాను. స్క్రిప్ట్ బాగా నచ్చింది. మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ మూవీ ఇది. ఈ మధ్య కాలంలో నేను అన్నీ సీరియస్ రోల్స్ చేస్తూ వస్తున్నాను. ఇలాంటి సినిమా నేను చేసి చాలా కాలమవుతోంది. నాకు రిఫ్రెషింగ్ గా ఉంటుందని అనిపించింది. అందుకే వెంటనే ఓకే చెప్పాను
- ధూం ధాం సినిమాలో నా క్యారెక్టర్ పేరు సుహానా. తనొక బబ్లీ గర్ల్. బాగా డబ్బున్న అమ్మాయి. ఇంట్లో ఇచ్చిన ఫ్రీడమ్ వల్ల తను కోరుకున్న వెకేషన్కు వెళ్తుంటుంది. అలా ఒక వెకేషన్లో హీరోను కలుస్తుంది. అక్కడి నుంచి వారి స్నేహం, ప్రేమ మొదలవుతాయి. ఈ చిత్రంలో నటించడం నాకు కష్టంగా అనిపించలేదు.
- చేతన్తో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. తను మంచి కోస్టార్. మా ఇద్దరిలో ఎవరు జూనియర్, ఎవరు సీనియర్ అనేది చూసుకోలేదు. కెమెరా ముందు ఎవరు ఎంత యాక్టివ్గా, ఎనర్జిటిక్గా పర్ఫార్మ్ చేస్తాం అనేది ఆలోచించాం.
- మా ప్రొడ్యూసర్ రామ్ కుమార్ గారు టీమ్ మొత్తం ఎంతో కంఫర్ట్ గా ఉండేలా చూసుకున్నారు. పోలెండ్ లో కూడా ఏ రోజూ మాకు ఇబ్బంది కలిగించలేదు. ప్రొడ్యూసర్ గా మూవీ పర్ఫెక్ట్ గా వచ్చేందుకు తాను చేయాల్సిన సపోర్ట్ హండ్రెడ్ పర్సెంట్ ఇచ్చారు.
- డైరెక్టర్ సాయి కిషోర్ గారు చాలా జోవియల్ గా ఉంటారు. ఆయనతో వర్క్ చేయడం హ్యాపీగా అనిపించింది. ధూం ధాం టీమ్ లో నేను గతంలో పనిచేసిన కొందరు టెక్నీషియన్స్ ఉన్నారు. వాళ్లంతా ఉండటం వల్ల మూవీ షూటింగ్ సంతోషంగా జరిగింది.
- గోపీ సుందర్ గారు కంపోజ్ చేసిన సాంగ్స్ ఛార్ట్బస్టర్స్ అయ్యాయి. నాకు టమాటో బుగ్గల పిల్ల ఫేవరేట్ సాంగ్. అలాగే సాంగ్స్ మ్యూజికల్ గా ఎంత బాగుంటాయో విజువల్ గా కూడా అంతే బాగుంటాయి.
- ఫ్యామిలీ ఎమోషన్స్, లవ్, ఎంటర్టైన్మెంట్ తో ధూం ధాం సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది.




## కటౌట్స్ అదుర్స్











## ఆకట్టుకుంటున్న బేబీ జాన్ టీజర్!




బాలీవుడ్ స్టార్ వరుణ్ ధావన్ హీరోగా కలీస్ దర్శకత్వంలో రాబోతున్న సినిమా 'బేబీ జాన్'. తాజాగా ఈ సినిమా టీజర్ ను మేకర్స్ విడుదల చేశారు. యాక్షన్ బ్యాక్ డ్రాప్తో వస్తున్న ఈ సినిమాలో యాక్షన్ సీన్లు అండ్ ఎలివేషన్స్ మరియు బీజీఎం చాలా బాగా ఆకట్టుకుంటున్నాయి. డిఫరెంట్ టేకింగ్ తో పాటు భారీ విజువల్స్ కూడా చాలా బాగున్నాయి. మొత్తమ్మీద ఈ టీజర్ లో యాక్షన్ అండ్ ఎమోషన్స్ తాలూకు గ్రిప్పింగ్ షాట్స్ ను చాలా బాగా కట్ చేశారు. మొత్తానికి ఈ టీజర్, 'బేబీ జాన్' సినిమా పై అంచనాలు రెట్టింపు చేశాయి. కాగా అట్లీ డైరెక్షన్లో విజయ్ నటించిన 'తేరి' (తెలుగులో పోలీసోడు) మూవీకి హిందీ రీమేక్గా దీనిని రూపొందిస్తున్నారు. డిసెంబర్ 25న ఈ సినిమా థియేటర్లలో విడుదల కాబోతుంది. ఈ చిత్రంలో హీరోయిన్ కీర్తి సురేశ్, మరో బోల్ బ్యూటీ వామిక గబ్బి కూడా నటిస్తోంది. అలాగే, మరో ప్రధాన పాత్రలో జాకీ ష్రాఫ్ కూడా నటిస్తున్నాడు. ఈ సినిమాకి తమన్ సంగీతం అందించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.